# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

గురువారం, ఆగస్టు 21, 2025 | సంపుటి - 20 | సంచిక 323 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

### అవసరమైతే నియంత్రణ విధించండి

### అమిత్‌షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి



న్యూఢిల్లీ : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది.

2




2

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

### సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

### విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

న్యూఢిల్లీ : జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.



2

## ఢిల్లీలో అనూహ్య ఘటన

### సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి

### సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టిన యువకుడు

### దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి


## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

### నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

2

## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

### లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి



2

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం..

# మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం

## మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం

### హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

### హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు

### అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

### ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్





రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్‌ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు.

హైదరాబాద్ : హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. మిగతా 2లో



## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

### 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

### ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్ : రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా మిగతా 2లో



## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

### ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు

### కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు

### ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి

### కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే

### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ : పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. మిగతా 2లో

## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

### త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

### మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్ : సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది.

మిగతా 2లో



2

## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

హైదరాబాద్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

### ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

న్యూఢిల్లీ : ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. మిగతా 2లో

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

### జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు

### రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్

### రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంల సిఎం చంద్రబాబు



అమరావతి : రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. 'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించే వారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ- ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను.

మిగతా 2లో

## ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీవల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు-న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.

## ఢిల్లీలో అనూహ్య ఘటన

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఇక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిశి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

## యూరియా కొరత తీర్చండి

**లేకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక**

హైదరాబాద్,ఆగష్టు20 : తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అధఃపాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతు చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతోకాలం రైతుల ఉసురు పోసుకుంటున్నావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోటా భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.



# మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం

ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ-చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె-బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు- చేసినట్లు- ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడిదారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

**కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా**

**బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు**

**ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన**

న్యూఢిల్లీ,ఆగష్టు20 : తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు.ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

## లోక్‌సభలో కిలక బిల్లులు

**స్వాగతించిన కాంగ్రెస్ ఎంపి థరూర్**

న్యూఢిల్లీ,ఆగష్టు20 : కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి స్వంత పార్టీకి ఝలక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు వ్యతిరేకిస్తున్నా శశిథరూర్ మాత్రం బీజేపీ సర్కారు కొత్తగా తెచ్చిన బిల్లును స్వాగతించారు. మంచి బిల్లు అంటూ కితాబిచ్చారు. లోక్‌సభలో మోదీ సర్కారు కొత్తగా మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు- కస్టడీలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా, ముఖ్యమంత్రులనైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. ఈ బిల్లుని విపక్ష పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఈ బిల్లును క్రూరమైందిగా అభివర్ణించారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ప్రియాంక వ్యతిరేకిస్తే, అదే పార్టీకి చెందిన శశిథరూర్ మాత్రం ఇది మంచి బిల్లు అంటూ స్వాగతించారు. అంతేకాదు, ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన అంశం అన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపే అంశం మీద కూడా శశిథరూర్ పాజిటివ్‌గా స్పందించారు. అది ఎంతో మంచి విషయమని.. మన ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు- తెలిపారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

విజయవాడ,ఆగస్ట్20 :కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 4.92 లక్షల క్యూసెక్కులుగా ఉంది. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడుగులు ఉండగా, ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 7.38లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం హెచ్చరించింది. సహాయక కార్యకలాపాలకు రూ.16 కోట్లు- మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కృష్ణా, గోదావరి నదిపరీవాహక లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు

# కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

**సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత**

**భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక**

హైదరాబాద్,ఆగష్టు20 : భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది.



నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

## కర్నూలు జిల్లా చిగిలిలో విషాదం

**నీటికుంటలో పడి ఆరుగురు విద్యార్థుల దుర్మరణం**

కర్నూలు,ఆగష్టు20 : ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో విషాదం చోటు- చేసుకుంది. నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారంతా ఐదవ తరగతి చెందిన విద్యార్థులే. ఈత కోసం వెళ్లిన విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం.. గ్రామ శివారులోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు. అయితే, ఇటీ-వల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో కుంటలో ఈతకు దిగిన విద్యార్థుల్లో ఆరుగురు చెరువులో మృత్యువాత పడ్డారు. మరో విద్యార్థి గ్రామస్థులకు ప్రమాదం గురించి సమాచారం ఇచ్చాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలిలో విషాదం నెలకొంది.

## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

**నకిలీ మందుల అమ్మకాలపై కఠిన ర్యలు**

**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాద్,ఆగష్టు20 : త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ- అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం (కుష ఃూషశశస షశషా) మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహరించాలని నిర్ధేశిరచారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసివేయాలని ఆదేశించారు నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్ధేశర చేశారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ధేశిరచారు. యాంటిబయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించి యాంటిబయాటిక్స్ అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డ్రగ్ - టె-స్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మందులు, క్వాలిటీ- ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

## మోసం కేసులో 'వ్యూహం' నిర్మాత దాసరి కిరణ్ అరెస్ట్

హైదరాబాద్,ఆగష్టు20 : 'వ్యూహం' సినిమా నిర్మాత దాసరి కిరణ్ ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్థిక లావాదేవీల విషయంలో నమోదైన ఫిర్యాదుతో విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దాసరి కిరణ్‌ను విజయవాడకు తరలించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉంటు-న్న దాసరి కిరణ్ బంధువు గాజుల మహేశ్ ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఆయన వద్ద నుంచి కిరణ్ రూ.4.5కోట్లు- అప్పుగా తీసుకున్నారు. తిరిగి ఇవ్వాలని మహేశ్ అనేక సార్లు అడిగినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఈనెల 18న విజయవాడలోని కిరణ్ కార్యాలయానికి మహేశ్, ఆయన భార్య వెళ్లారు. అక్కడ కిరణ్ అనుచరులు దాదాపు 15 మంది వారిపై దాడి చేశారు. దీంతో మహేశ్ విజయవాడ పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నిజాంసాగర్ 16 గేట్లు ఎత్తివేత

కామారెడ్డి,ఆగష్టు20 : కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 16 గేట్లను పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు- నీటిపారుదల శాఖ ఈఈ సాలోమన్ తెలిపారు. బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి సాగర్‌లోకి 71,200 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 12, 16, 20 గేట్లు-, 7, 8, 1 గేట్లను ఎత్తి 1,00600 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదులుతున్నట్లు- చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు (17.802 టీ-ఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1403 అడుగులు (15.612 టీ-ఎంసీలు)గా నమోదు అయినట్లు- అధికారులు తెలిపారు.

## కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

**ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు**

**మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము**

**యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం**

**అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్**

హైదరాబాద్,ఆగష్టు20 : ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్‌ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేడు.మాకు ఢిల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.

## గిరిజన తండాల్లో రోడ్లు, మైలిక వసతులకు పెద్దపీట

**గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు**

**ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి**




హైదరాబాద్,ఆగష్టు20 : రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై- రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ-, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై- కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు- , అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పించన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

## జూబ్లీహిల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్

**రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారి సమీక్ష**

హైదరాబాద్,ఆగష్టు20 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను దృష్టి పెట్టుకుని ఇక్కడ స్పెషల్ సమ్మరీ రివిజన్ ని÷-వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. స్పెషల్ సమ్మరీ రివిజన్ షెడ్యూల్‌పై ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ బుధవారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం ఉంటుందని ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూలై 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండినవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు క్లెయిమ్స్ , అబ్జెక్షన్లు స్వీకరిస్తున్నట్లు- తెలిపారు.

## బొగ్గుగని కార్మిక సంఘం నేతగా కొప్పుల ఎన్నిక

హైదరాబాద్,ఆగష్టు20 : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కవిత అధ్యక్షురాలుగా ఉండగా ఇప్పటికే ఆమెను తొలగించారు. దీంతో ఆమె కార్యకలాపాలకు దూరంగా ఉంది.

## మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

హైదరాబాద్,ఆగష్టు20 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు- చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

**ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలు**

జనగామ,ఆగస్ట్20 : జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతిచెందగా.. ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. ఈ ఘటన జనగామ-సూర్యాపేట హైవేపై వడ్డిచర్ల వద్ద బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వడ్లపూడికి చెందిన దద్దోజు సురేశ్, దివ్య దంపతులు తమ పిల్లలు లోక్షణ, మోక్షజ్ఞ లతో కలసి స్వగ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం భార్యపిల్లలతో కలిసి బొలెరో వాహనంలో కరీంనగర్‌కు బయల్దేరారు. మార్గంమధ్యలో లింగాల ఘనపురం మండలం వడ్డిచర్ల నక్షత్ర గార్డెన్ వద్ద వారి వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. సురేశ్ అక్కడికక్కడే మృతిచెందగా.. దివ్య 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు. పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్‌లోని ఓ గ్రానైట్ కంపెనీలో సురేశ్ పనిచేస్తున్నారు.

## బోరు నుంచి ఉబికి వస్తున్న నీరు

నిజామబాద్,ఆగష్టు20 : నిజామాబాద్ జిల్లాలె ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురిశాయి. దాదాపుగా అన్ని చెరువులు నిండాయి. ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఓ బోరుబావి నుంచి ఎలాంటి విద్యుత్ మోటార్ వేయకుండానే నీరు ఉబికి వస్తోంది. గత మూడు రోజుల నుంచి మోటార్ ఆన్ చేయకుండానే తన పంటపొలంలో ఉన్న వ్యవసాయ బోరుబావి నుంచి నీరు వస్తోందని నవీన్ అనే రైతు తెలిపారు. వర్షాలు అధికంగా కురవడంతో భూగర్భంలో నీటి మట్టం పెరిగి బోరు నుంచి నీరు ఉబికి వస్తోందని రైతు చెప్పారు. ఈ ఘటనతో స్థానిక రైతులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే నీటి నిల్వల కారణంగా ఇలా జరుగుతుందని అధికారులు అన్నారు.

## ప్రకాశం బ్యారేజీ ఇవ్వ మొదటి హెచ్చరిక

**లంక గ్రామాలను అప్రమత్తం చేసిన అధికారులు**

విజయవాడ,ఆగష్టు20 : ఏపీలో ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రమంతా జలమయం అయింది. భారీ వర్షాల నేపథ్యంలో నదులకు వరద ఉద్ధృతి తీవ్రంగా కొనసాగుతుంది. కృష్ణా, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. నదులకు వరద ప్రవాహం పేరుగుతున్నట్లు- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజి వద్ద భారీగా వరద ప్రవాహం కొనసాగు తున్నట్లు పేర్కొన్నారు. జన జీవనం స్తంభించిపోయింది. రహదారులన్ని జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు అన్ని చెరువులను తలిపిస్తున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు-, వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఈ మేరకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు- వెల్లడించారు. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.92 లక్షల క్యూసెక్కులుగా గోదావరి ప్రవహిస్తుందని చెప్పుకొచ్చారు. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడుగులగా ఉందన్నారు. ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 7.38లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతున్నట్లు- వివరించారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయినట్లు- తెలియజేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వం రూ.16 కోట్లు- మంజూరు చేసిందని చెప్పారు. సహాయక బృందాలు రక్షణ చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. వరద ఉద్ధృతి మేరకు లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఎండీ ప్రఖర్ జైన్ సూచిస్తున్నారు.

# సంపాదకీయం

## పేదలపక్షపాతి... జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర



### మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్ఎస్ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్ఎస్ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్ఎస్ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్ఎస్ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్ఎస్ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్ఎస్ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అనన‌ట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ ఆడ్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆడ్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావండతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్ఎస్ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్ఎస్ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# భారీ వర్షాలతో చెరువుకలు జలకళ

### అలుగు పోస్తున్న పలు జలాశయాలు

కామారెడ్డి,ఆగస్ట్20 : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు నిండుకుండలా మారాయి. జిల్లాలోని 414 చెరువులు అలుగు పారుతున్నాయి. 15 రోజుల కిందటివరకు జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో నీటి నిల్వలు లేవు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలాశయాల్లోకి భారీగా నీళ్లు చేరాయి. ఎగువన ఉన్న సింగూర్, పోచారం ప్రాజెక్టుల నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 3 రోజులుగా భారీగా వరద వస్తోంది. నిజాంసాగర్ లో దాదాపు పూర్తిస్థాయిలో నీరు చేరింది. నిజాంసాగర్ ఫుల్ కెపాసిటీ- 17.8 టీ-ఎంసీలుకాగా ప్రస్తుతం 15.943 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ ఫ్లో 80వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. మంగళవారం 16 గేట్లు- ఎత్తి 85 వేల క్యూసెక్కుల నీటిని మంజీరానదిలోకి వదిలారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు కెపాసిటీ- 1.237 టీ-ఎంసీలకు గాను ప్రస్తుతం 1.164 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. 5 గేట్లు- ఎత్తి వరద నీటిని బయటకు వదిలారు. కళ్యాణి ప్రాజెక్ట్ లో పూర్తి నీటిమట్టం 409 మీటర్లు కాగా 408 మీటర్ల వరకు నీరుంది. సింగీతం రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీని పూర్తి మట్టం 416 మీటర్లు కాగా 416 మీటర్ల వరకు నీరు నిల్వ ఉంది. పోచారం, కళ్యాణి, కౌలాస్ సింగీతం రిజర్వాయర్ లు నిండాయి. వానకాలం, యాసంగి పంటలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది. జిల్లాలో మొత్తం 1,515 చెరువులు ఉండగా దాదాపు సగం చెరువులు నిండాయి. 173 చెరువుల్లో 25 శాతం వరకు నీరుండగా, 262 చెరువులు 25 నుంచి 50 శాతం వరకు వరకు నిండాయి. 356 చెరువుల్లో 50 నుంచి 70 శాతం వరకు, 260 చెరువుల్లో 75 నుంచి 100 శాతం వరకు నీళ్లు ఉన్నాయని ఇరిగేషన్ ఆఫీసర్లు చెప్తున్నారు. 414 చెరువులు అలుగుపారుతున్నాయి.

### పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఖమ్మం,ఆగస్ట్20 : వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు రెవెన్యూలో నర్సింహాపురంలో నీట మునిగిన పత్తి చేలను ఆయన రైతులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ మండలంలో వర్షాల కారణంగా నల్లరేగడి నేలలు ఊట పెట్టి నీరు నిలిచాయన్నారు.

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

### రాజ్‌కోట్‌కుచెందిన వ్యక్తిగా గుర్తింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్20 : దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జి భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.


# భద్రాచలం వద్ద ప్రమాదస్థాయిలో గోదావరి



భద్రాచలం,ఆగస్ట్20 : భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చుతుంది. మొదట ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి నీటి ప్రవాహం ఉంది. ప్రస్తుతం అక్కడ 43.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. తెలంగాణాలోని లక్ష్మీ బ్యారేజ్ నుంచి 9.04 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో భద్రాచలానికి ఇన్ ఎ÷-లో పెరిగింది. దీంతో ప్రతి అరగంటకు అక్కడ ప్రవాహం పెరుగుతోంది. దీనికి తోడు ప్రాణహిత నుంచి వరద నీరు భారీగా చేరడంతో ఉధృతంగా మారింది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ వద్ద 9.90 అడుగుల నీటి మట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లు- పైకి లేపి సముద్రంలోకి 7.40 లక్షల క్యూసెక్కులని విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ వద్ద కూడా నీటి ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

# అంతుచిక్కని అసలు తత్వం

'లోకానికి తన సామర్థ్యం తెలియనీయకుండా యోగి మూఢునిలాగా, మూరు?నిలాగా, చెవిటి వానిలాగా మెలగాలి' అని పై ఉపనిషత్ వాక్య భావం. దత్తాత్రేయుడి రెండో అవతారం పేరు శ్రీ నరసింహ సరస్వతి స్వామి. ఒకసారి స్వామివారు అమరపురం అనే ఊరిలో భిక్ష కోసం వెళ్లారు. ఆ ఊరిలో గర్భ దరిద్రుడైన ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతనికి గంపెడు సంతానం. భిక్షాటనే జీవనాధారం. భిక్ష దొరకనినాడు గుడిసె ముందున్న బచ్చలి తీగ ఆకులతో అతని భార్య ఏదో ఇంత వండేది. ఒకసారి నరసింహ సరస్వతి స్వామి ఈ గతిలేని వ్యక్తి ఇంటికి భిక్ష కోసం వచ్చాడు. అప్పటికే భిక్షకు వెళ్లి వచ్చిన ఆ ఇంటాయన జోలెలో ఆనాడు గుప్పెడు గింజలు పడలేదు. ఆ ఇంటావిడ బచ్చలికూరతో ఏదో వండింది. భిక్ష కోసం ఇంటి ముందుకు వచ్చిన నరసింహ సరస్వతి స్వామిని సాదరంగా లోనికి ఆహ్వానించారు ఆ దంపతులు. స్వామి పాదాలు కడిగి పూజించారు. ఇంట్లో ఉన్న బచ్చలికూర పదార్థమే స్వామికి నివేదించారు. ఆ ఇంటిల్లిపాదీ స్వామివారికి ప్రణిమిల్లారు. 'మహాలక్ష్మీ ప్రసాద సిద్ధిరస్తు' అని దీవించారు స్వామి. ఆ దంపతులు సంతోషించారు. స్వామి బయటికి వస్తూ వాకిట్లో ఉన్న ఆ బచ్చలి తీగను తీక్షణంగా చూసి.. ఎడమ చేతితో దాన్ని వేళ్లతో సహా పెకిలించి అవతల పడవేసి వెళ్లిపోయారు. స్వామివారి చర్యతో ఆ ఇంటి ఇల్లాలు ఖిన్నురాలైంది. 'ఏ భిక్షా దొరకని నాడు ఆకలి తీర్చే బచ్చలి తీగను స్వామివారు ఇలా చేశారేమిటి? ఇదేమి పిచ్చిపని' అని బోరుమన్నది. ఇరుగుపొరుగు ఈ దృశ్యం చూసి 'స్వామివారు ఇలా మూర?ంగా ప్రవర్తించారేమిటి?' అని చెవులు కొరుక్కున్నారు. కానీ, ఆ ఇంటాయన భార్యను ఓదార్చి 'బచ్చలి తీగ కోసం ఏడుస్తావా పిచ్చిదానా! మళ్లీ నాటుదాం!' అన్నాడు. నాటడానికి పారతో తవ్వుతుంటే ఖంగు ఖంగుమని మోగింది. మట్టినంతా తొలగిస్తే వారికి రాగి బిందె దొరికింది. దాని నిండా మెరిసే బంగారు కాసులు కనిపించాయి! ఆ గృహస్తు భార్య ఆశ్చర్యంతో అలా ఉండిపోయింది. అప్పుడు ఆమె భర్త నవ్వుతూ 'స్వామి వారు చేసింది మూరు?లు చేసే పనే అంటావా!' అన్నాడు.



ఆధ్యాత్మికం

# దారులు చూస్తే ఇట్లా... ఆదమరిస్తే దావఖానా మెట్లా



**ఇల్లంతకుంట, ఆగస్టు 19,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపై ప్రజలు ఆందోళనకు గురవుతూ రకరకాల వింత విమర్శలు గుప్పిస్తున్నారు.గ్రామాల్లో గుంతలు ఏర్పడి పాడైపోయిన రాహదారులతో ప్రమాదాలు జరుగుతాయోనన్న భయాందోళనతో ప్రయాణం చేస్తున్నామని, పెళ్ళిళ్ళు పేరంటాలకని అవ్వగారింటికనో, అత్తాగారింటికనో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సుట్టాలింటికి పోయేటోళ్ళు దారిని చూసి దావఖానా మెట్లెక్కుడైతదో మన్నో అంటూ వింత విమర్శలు చేస్తూ ఆందోళనకు గురవుతున్నారు. ఇగ పాఠశాల, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల కేంద్రంలో పలుశాఖల్లో పనిచేసే ఉద్యోగులు సమయానికి కార్యాలయాలకు వెళ్ళేందుకు రహదారి సరిగా లేక ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు రాజకీయానికి తావివ్వకుండా పరిస్థితిని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు పనులు చేపట్టి గతంలో చేపట్టిన పనులు కూడా పూర్తి చేయించి రోడ్డు ప్రయాణం సుఖవంతంగా ఉండేలా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

## రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో డ్రంక్ డ్రైవ్‌లో దొరికిన నలుగురు వ్యక్తులను సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని శ్రీ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ముగ్గురికి తొమ్మిదివేల రూపాయల జరిమానా విధించారు ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న రెండవసారి పట్టుబడిన కొల్లూరి ప్రసాద్ కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# సకాలంలో యూరియా అందించి రైతులను ఆదుకోవాలని: మంద అనీల్ కుమార్



**ఇల్లంతకుంట, ఆగస్టు 20,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంద అనీల్ కుమార్ యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు, యూరియా బస్తాల కోట తగ్గించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, పండించిన పంటను కొనడానికి నెలల తరబడి నిరీక్షించిన రైతులు యూరియాకు కూడా నెలల తరబడి సమయం వేచి చూస్తున్నా రైతన్నల బాధలు అర్థంకావటం లేదని మండిపడ్డారు. రైతే రాజంటూ చెప్పే నీతులు ఆచరణలో పెట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫయ్యాయని, మాటలకే మరిమితం కాకుండా అన్నం పెట్టే రైతన్నను అనాథను చెయ్యద్దంటూ హితవు పలికారు. కౌలుపై ఆధారపడిన భూమిలేని రైతులు సమయానికి యూరియా అందక తీవ్ర నష్టాలతో పంట దిగుబడికి రైతులు దూరమౌతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, యూరియా అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉద్రిక్తమవ్వక తప్పదని ప్రభుత్వాలను హెచ్చరించారు.

# ఆగస్టు 22 నుండి 23 వరకు ఎన్టీపీసీ

- జడ్ పి ఎచ్ ఎస్‌లో ఆటల పోటీలు
- రామగుండం ఎంఈవో జింక మల్లేశం



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఆగస్టు 22 నుండి 23 వరకు రామగుండం పశ్చిమ మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ఎన్టిపిసి జ్యోతి నగర్ టిటిఎస్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. 22న బాలికల అండర్ 14 అండర్ 17 విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడా పోటీలు, 23న బాలురలు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు అయన పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుతో ఎస్ జిఎఫ్ ధ్రువీకరణ పత్రము విధిగా తీసుకురావాలనీ అయన కోరారు. అదనపు సమాచారం కోసం జడ్.పి.హెచ్.ఎస్ రామగుండం ఫిజికల్ డైరెక్టర్ ఏ విజయ్ కుమార్. 9849218365, జడ్పీహెచ్ఎస్ ఎన్ టి పి సి ఫిజికల్ డైరెక్టర్ ఎండి జావిద్ మొబైల్ నెంబర్ 917788 51 83 ని సంప్రదించాలని ఎంఈవో తెలిపారు.

# కాంగ్రెస్‌ను హటావో, సింగరేణి బచావో

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు
- సింగరేణి యాత్ర నిర్వహణకు తీర్మానం
- టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం
- గౌరవ అధ్యక్షులుగా ఈశ్వర్ ఎంపిక





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థలో కొత్త బొగ్గు గనులు తెకుండా మాటల గారడితో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ, సింగరేణి వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు చేపడతామని, రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. బుధవారం తెలంగాణ భవన్లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కొరకు, ఆదాయ పన్ను రద్దు కొరకు ఢిల్లీ లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కొరకు సింగరేణి భవన్ ఎదుట నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు కొత్త బొగ్గు గనులు సాధించడంతోనే ముడిపడి ఉందని సమావేశం అభిప్రాయపడింది. ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు ఉమ్మడి జిల్లాలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించి, కార్మికుల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల ఉపాధి అవకాశాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బొగ్గు గనులు సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చొరవచూపి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇక ఆదాయపు పన్ను ను బొగ్గు గని కార్మికులకు రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. సింగరేణి సంస్థ 2024-25 సంవత్సరంలో సాధించిన లాభాలను వెంటనే ప్రకటిస్తూ, అందులో నుండి 35% వాటాను కార్మికులకు చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. భూగర్భ గనిలో 190, భూ ఉపరితల గనిలో 240 మస్టర్లు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని, వివిధ డిజిగ్నేషన్లపై యాక్టింగ్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. పెండింగ్లో ఉన్న వివిధ డిజిగ్నేషన్ల లోని ఖాళీలను పూరించాలని సమావేశం డిమాండ్ చేసింది. అలాగే 40 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సింగరేణి పరిరక్షణకై సింగరేణి బచాలో, కాంగ్రెస్ ను హటావో నినాదంతో సింగరేణి యాత్ర నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఇక ఈ సందర్భంగా టీబీజీకేఎస్ సంఘం గౌరవ అధ్యక్షులుగా కొప్పుల ఈశ్వర్ ను కేంద్ర జనరల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి, బాల్క సుమన్, పుట్ట మధుకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, చిన్నయ్య, దివాకర్ రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, ఉపాధ్యక్షులు బడికల సంపత్ అయిలి శ్రీనివాస్, మంగీలాల్, చంద్రయ్య, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సతీష్, అనిల్ రెడ్డి, సురేందర్, గని, రమేష్, హరి ప్రసాద్ తో పాటు, 10 డివిజన్ల కు చెందిన ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# సచ్చిన పందులను పారేస్తున్నారు పనిచేసేది ఎట్లా?

- మున్సిపల్ సిబ్బంది రారు
- మురుగు వాసన పోదు
- కంపు వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న హమాలీ కార్మికులు
- రైల్వే గుడ్ షెడ్ లోడింగ్ పాయింట్ వద్ద విచ్చలవిడిగా పందుల పెంపకం
- పందుల పెంపకదారులపై కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలి
- రైల్వే గూడ్ షెడ్ హమాలి కార్మికులు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలోని రైల్వే గుడ్ షెడ్ లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ వద్ద సచ్చిన పందులను పారేస్తుండడంతో గూడ్స్ రైలలో సరుకుల ఎగుమతి దిగుమతి చేసే హమాలి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంపు వాసనలో మేం పని చేసేది ఎట్లా అని వాపోతున్నారు. ఓవైపు నుంచి డ్రైనేజీ దుర్గంధం వెదజల్లుతుండగా మరోవైపు చచ్చిన పందుల కంపు వాసనతో పని చేయలేకపోతున్నామని, మున్సిపల్ సిబ్బంది రారయే ఈ మురుగువాసన పోదాయే అని హమాలీ కార్మికులు ఆవేదన చెందుతున్నారు. వాగన్లలో సరుకులు ఎగుమతి దిగుమతి చేసి అలసిపోయి భోజన సమయానికి హమాలి రెస్ట్ రూమ్ లో భోజనం చేద్దామన్న రెస్ట్ రూమ్ వెనకాల నుండి ప్రవహించే డ్రైనేజీ నుండి ముక్కులు పగిలేలా దుర్గంధం వెదజల్లుతున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదని, పందుల పెంపకదారులు తమ సొంత స్వస్థలాలలో పాకలను ఏర్పాటు చేసినట్లు రైల్వే గూడ్ షేడ్ హమాలి రెస్ట్ రూమ్ నుండి మొదలుకొని కునారం ఫ్లైఓవర్ చివరి వరకు గల లోడింగ్ పాయింట్ లో పోటీపడి మరి స్థావరాలు ఏర్పాటుచేసి పందులను పెంచుతున్న మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులు ఎవరికివారు తమకేమీ తెలియదన్నట్లు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. కనీసం మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది కూడా ఇటువైపు తొంగి చూడడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ మురుగు కంపు వాసనలో పనిచేస్తే అనారోగ్యాల పాలవుతామని, మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలని, విచ్చలవిడిగా పందులను పెంచుతున్న పందుల పెంపకదారులపై తగు చర్యలు తీసుకొని గుడ్ షెడ్ పరిసరాల నుంచి పందులను తరలించే చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.


# పెద్దపల్లి జిల్లా వాసికి ఓయూ డాక్టరేటు ప్రధానం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన సహాయక ప్రొఫెసరు అక్కెపల్లి శ్రీనివాస్ ఉస్మానియ యూనివర్సిటి డాక్టరేటు డిగ్రీని తెలంగాణా గవర్నరు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీనివాస్ మాట్లాడుతూ, మెషిన్ లెర్నింగ్ ఆధారిత నెట్‌వర్క్ ఇన్స్ట్రూషన్ డిటెక్షన్ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనకు గానూ డాక్టరేటును అందుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్టణం శ్రీచైతన్య ఇంజినీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసరుగ శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్నారు. ఏ నావెల్ ఫ్రేం వర్క్ ఆఫ్ అనోమలి బేసుడ్ నెట్ వర్క్ ఇంట్రుషన్ డిటెక్షన్ బై యూసింగ్ ఫీచర్ ఇంటిగ్రేషన్ విత్ డీప్ లర్నింగ్ టెక్నిక్ రంగంలో చేసిన పరిశోదనలు ఆయన అవార్డు ఎంపికకు దోహదపడ్డాయి. ప్రొఫెసర్ డాక్టర్ సాగర్, డాక్టర్ పివి సుధ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అధ్యయన ఫలితాలు భవిష్యత్తులో సైబర్ భద్రత రంగానికి కీలకంగా మారనున్నాయి అని వారు తెలిపారు.

# భార్య పిల్లల బాగోగులు చూడని ఉద్యోగి సస్పెన్షన్

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తరచుగా గృహ హింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగి ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పని చేస్తున్న కె .రవీందర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిందని అన్నారు. స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా, కె .రవీందర్ సహకరించలేదని, గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదిక అందించారని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం భార్య పిల్లల పోషణను నిర్లక్ష్యం చేస్తున్న ఫార్మాసిస్టు కె రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి..

**జమ్మికుంట ఆగస్టు 20 (ది క్రైమ్ న్యూస్):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా దేశిని కోటి, సుంకరి రమేష్, పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి ఉన్నప్పుడు కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక రంగంలో మన దేశానికి విదేశీ పెట్టుబడులు లాంటి అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధి దేశ పురోగతిని చక్కదిద్దారు 21 సంవత్సరం ఉండబడిన ఓటు హక్కును 18 సంవత్సరాలకే కుదించారు భారతదేశం కోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించారు చివరికి దేశం కోసమే ప్రాణాలర్పించారు. అలాంటి గొప్ప కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం వాళ్ల తల్లి స్వర్గీయ ఇందిరా గాంధీ కూడా దేశం కోసం ప్రాణాలర్పించారు 2004, 2009లో దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీకి అవకాశం వచ్చిన పదవులు ముఖ్యం కాదు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుండాలని ఒక ఆర్థికవేత అయినా మన్మోహన్ సింగ్ ను రెండుసార్లు ప్రధానమంత్రిని దేశా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారు. ఇలాంటి కుటుంబం కోసం వారి ఆశయాలను వారి ఆశ సాధనల కోసం మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ యువ నాయకులు సైనికులుగా పనిచేసి రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. శ్రీపతి నరేష్. దిడ్డి రాము, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు, సూర్య. కాంగ్రెస్ నాయకులు పార్లపల్లి నాగరాజ్ ముద్దమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.





# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్ ):** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి ఏ ఓ శ్రీనివాస్ ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్ ఏ. రాము అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్ ఇన్స్పెక్టర్ లు రవీందర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్ మల్లేశం ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిసి హరీష్ తో ఇతర పోలీస్ క్లూస్ టీమ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్‌లపై కటిన చర్యలు తీసుకుంటాం..

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట ఆగస్టు 20 (ది క్రైమ్ న్యూస్):** ప్రజలకు అనువుగా ఉండేందుకు మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కటిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో ఎంత శాతం క్లోరిన్ కలపాలో కూడా తెలియని షాప్ లోని వర్కర్లను షాప్ లలో ఉంచుతున్నారని, క్యాన్ లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి రోగాలను తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కటిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని ఆయన అన్నారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ కలుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో ప్రజలు ఎల్లప్పుడూ మిషన్ భగీరథ నీటిని కానీ, ప్లాంట్ లో కొన్న నీటిని కానీ కాచి చల్లార్చి తాగాలన్నారు. ప్రజలు తాగే ప్రతి నీటిని కాచి చల్లార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని వారు చేసుకోవాలని, బి.ఎస్.ఐ. సర్టిపై ఉన్న క్లోరిన్ నే కలపాలన్నారు. తొందర్లోనే అన్ని షాపులు తనిఖీలు చేస్తామని, ప్రజలకు హాని కలిగించే వాటర్ ప్లాంట్ ను సీజ్ చేస్తామని, షాప్ లోని వర్కర్ లకు కానీ, యజమానులకు కానీ క్లోరిన్ ఎంత మేరకు కలపాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం గణేష్ హోల్ సేల్ షాపును తనకి నిర్వహించారు. అందులో అమ్మే పలు వస్తువుల గడువు కాలం పరిశీలించి, బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై ఫైన్ వేశారు. పట్టణంలో బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చి దిద్దడంలో సహకరించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.





# అధికారులు మాకు న్యాయం చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణం శాంతినగర్ నగర్ లో తాము కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐటీఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతినగర్ లో గతంలోనే డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు వారి స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే పట్టణానికి చెందిన రాంసింగ్, అతని కుటుంబీకులు, అనుచరులు ఆభూములు మావెనంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ స్వంత స్థలాన్ని ఇతరులకు అద్దెకు ఇస్తే కూరగాయలు దుకాణం ఏర్పాటు చేసుకోగా రాంసింగ్ అడ్డుకున్నాడని వాపోయారు. ప్లాట్ కొన్న వ్యక్తి ఖాళీగా ఉంచితే ఆభూమి మాదేనని అడ్డుపడుతున్నారని గోడు వెళ్లబోసుకున్నారు. ఖాళీ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుండి మాకు రక్షణ కల్పించి కష్టపడి కొనుక్కున్న ప్లాట్లలో నిర్మాణాలకు అడ్డుపడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆయన వెంట జి. క్రిష్ణారెడ్డి ఉన్నారు.



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగను సన్మానించిన మాజీ జెడ్పిటిసి



**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** పద్మశ్రీ మందకృష్ణ మాదిగను బుధవారం మంథని మాజీ జెడ్పిటిసి తగరం సుమలత శంకర్ లాల్ లు శాలువాతో సత్కరించారు. దళిత బహుజన వర్గాలను ఉన్నత స్థాయిలకు ఎదిగే విధంగా సంవత్సరాల పాటు పోరాటాలు చేసి హక్కులను సాధించిన పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ అని వారు కొనియాడారు. అంతేకాకుండా తెలుగు రాష్ట్రాల్లో వికలాంగుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మందకృష్ణ మాదిగని వారు అన్నారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతులకు ఈరోజు పెన్షన్లు రావడానికి కృషి చేసింది మందకృష్ణ మాదిగనని వారు గుర్తు చేశారు. ఆయన వెంటరాష్ట్ర జిల్లా డివిజన్ మండల స్థాయి నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, అంబాల రాజేందర్ మాదిగ, ఎల్ గోపాల్ పల్లె బాపు మాదిగ, నరిగ మల్లేశ్వరి మంథని చందు, ఐరెడ్డి నారాయణరెడ్డి, కేసారపు నరేష్ మాదిగ, మడిపల్లి దశరథం, అగ్గిమల్ల కొమురయ్య మాదిగ, నేదూరి రవి,పెర్క శ్యామ్, మంథని లక్ష్మణ్, కన్నూరి ఓదెలు, ఆసం తిరుపతి, గద్దల శంకర్,ఊట్ల శ్రీనివాస్,కొయ్యల మొండి,చిలుక సారయ్య, మంథని సమ్మయ్య, ఇందారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో వరద ఉధృతిని పర్యవేక్షించిన చేసిన మంత్రి అడ్లూరి





**ధర్మపురి, ఆగస్టు 20, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరి నదిలోకి వస్తున్న భారీ వరద దృష్ట్యా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం గోదావరి తీరాన్ని అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు గోదావరి పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గోదావరికి వచ్చే భక్తులు నదీ స్నానానికి లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్లప్పుడూ గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే తనకు సమాచారం అందించాలని అధికారులను మంత్రి అడ్లూరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండలంలో గ్రామాల పర్యటనను జయప్రదం చేయండి

- రేపు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్




**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** మంథని లోని ప్రజా సంఘాల కార్యాలయం లో సిపిఎం మంథని ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి హాజరైనారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు నిర్వహిస్తూ, వాటి పరిష్కారం కోసం ఆందోళనలు, పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగా రేపు మంథని మండలంలో పలు గ్రామాల్లో సిపిఎం బృందం సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ నాగయ్య, జిల్లా కార్యదర్శి వై.యాకయ్య లు హాజరవుతున్నారు.కావున సిపిఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మంథని ఏరియా నాయకులు సందీప్,సురేష్,రవి,బానేష్,సదయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం

● జిల్లాలో 18 కోట్ల 43 లక్షల రూపాయల విలువగల 1940 పనులు ప్రతిపాదన ● మార్చి 2026 నాటికి ఈ పనులు పూర్తి చేయడమే లక్ష్యం ● పనుల జాతర 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆగస్టు 22న పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్, ఉపాధి హామీ పథకం ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను పెద్దపల్లి జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పనుల జాతర 2025లో రాష్ట్ర వ్యాప్తంగా 2199 కోట్ల రూపాయల అంచనా తో పనులు ప్రతిపాదించడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో పనుల జాతర 2025 కార్యక్రమం కింద 260 పశువుల పాకలు, 26 గొర్రెల షెడ్లు, 65 కోళ్ల ఫారాలు, 13 పాఠశాల మరుగుదొడ్లు, 130 వర్మీ కంపోస్ట్ గుంతలు, 13 చెక్ డ్యాం,1300 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 65 అజోల సాగు, 2 సెగ్రిగేషన్ షెడ్, 2 ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్, 2 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 27 అంగన్వాడి భవనాలు, 35 గ్రామపంచాయతీ భవనాలు మొత్తం 1940 పనులను 18 కోట్ల 43 లక్షల 24 వేల రూపాయలతో చేపట్టెందుకు ప్రతిపాదించామని అన్నారు. పనుల జాతర 2025 అభివృద్ధి పనులను మార్చి 2026 లోపు పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.



# కండువాలు కప్పడంలో ఉన్న శ్రద్ధ రైతుల కష్టాలపై ఎందుకు లేదో ?

● అవినీతి ఆరోపణలు ఎదుర్కున్నోళ్ళు కండువాతో నీతిమంతులౌతారా....? కాంగ్రెస్, బిజెపి రైతు ఆత్మహత్యల పరిస్థితిని తెస్తున్నాయి: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**తిమ్మాపూర్, ఆగస్టు 20,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో యూరియా కొరతపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం రాస్తారోకో నిర్వహించారు. రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..... వర్షాల కారణంగా ఆలస్యంగా నాట్లు వేసిన రైతులు సొసైటీల వద్ద ఉదయం నుండే బారీ లైన్లు కట్టి యూరియా కోసం ఎదురు చూస్తున్నారని, కేసిఆర్ ను ప్రజల్లో అప్రదిష్ట పాలు చేయాలన్న ఆలోచనే తప్ప రైతులపై ప్రభుత్వానికి సోయి లేదంటూ మండిపడ్డారు.యూరియాపై ప్రశ్నించకుండా ఉండేందుకు కొంత మంది బిఆర్ఎస్ సింగిల్ విండో చైర్మన్లను వద్దు కోనుగోలు చేసినట్లు కాంగ్రెస్ కొనుగోలు చేయడంపై రైతులు నవ్వుకుంటున్నారని, పార్టీ కండువాలు కప్పడంలో ఉన్న శ్రద్ధ రైతుల కష్టాలపై ఎమ్మెల్యేకు ఎందుకు లేదంటూ ప్రశ్నించారు.గతంలో ఎమ్మెల్యేతో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న చైర్మన్లు నేడు కాంగ్రెస్ కండువా కప్పుకుంటే నీతివంతులౌతారా అంటూ రైతులే మాట్లాడుకుంటున్నారని ఆరోపించారు.రైతులపై భాద్యత కలిగిన వ్యక్తులు పార్టీ మారి యూరియా కొరతపై స్పందించకపోవడం పిరికి చర్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. యూరియా కొరతను సృష్టించి బిఆర్ఎస్ బద్నాం చేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని,అసలు రైతులే శాపనార్థాలతో ప్రభుత్వంపై గగ్గోలు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాష్ట్రంలో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితిని తీసుకువస్తున్నారని,ఇప్పటికైనా కోరుకున్నన్ని ఎరువులు రైతులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులందరికీ యూరియా అందేవరకు ప్రతీ రోజూ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామంటూ రసమయి హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు రావుల రమేష్, ఉల్లెంగుల ఏకానందం, గంప వెంకన్న, పాశం అశోక్ రెడ్డి, సాయిల్ల కొమురయ్య, నాయకులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.





# అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఇకనైనా అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, తెలంగాణ బోర్డు విద్యుత్ నియంత్ర కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ.... సిరిపురం బ్యారేజ్ వద్ద ప్రెస్ మీట్ లో పుట్టమధు మాట్లాడుతూ బ్యారేజీ నుండి నీళ్లను వృధా కిందికి వదిలిపెడుతున్నారని మాట్లాడడం విడ్డూరంగా ఉందని నాయకులు అన్నారు. భారీ వర్షం వల్ల బ్యారేజీలలో వరద నీరు చేరి బ్యారేజ్ నిండుకుండలా ఉండడం ద్వారా వరద నీటిని అధికారులు కిందికి వదులు తున్నారని ఇది కూడా తెలవకుంటే ఆయన అజ్ఞానానికే వదిలేస్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణలో మొదటగా అరెస్టు అయ్యే వ్యక్తి పుట్ట మధుకర్ అని నాయకులు అన్నారు. చట్టం ముందు ప్రతి ఒక్కరు సమానమేనని ఇన్ని రోజులు వేచి చూసిన సందర్భం త్వరలోనే రాబోతున్నదని సిబిఐ ఎంక్వయిరీ లో బట్టబయలు అయితదని తెలిపారు. ఈ ప్రాంత రైతులు బ్యారేజ్ల ద్వారా నష్టపోయారే తప్ప ఈ ప్రాంత రైతులకు ఒక్క చుక్కనీరు అందించిన పాపాన పోలేదని గత ప్రభుత్వం లో బ్యారేజీల బ్యాక్ వాటర్ ద్వారా పంట పొలాలు వరద నీరు చేరి ఈ ప్రాంత రైతులు నష్టపోయారని గుర్తు



చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ఇసుకను దోచుకుని ప్రభుత్వాన్ని నడిపించిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో జేఎన్టీయూ, పాలిటెక్నిక్, ఐటిఐ డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీలను ఈ ప్రాంత విద్యార్థుల కోసం తీసుకువచ్చి మంచి విద్యను అందించాలని సంకల్పంతో మంత్రి శ్రీధర్ బాబు ముందుకెళ్తున్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇంచార్జి అరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు ఆకుల కిరణ్, పోలు శివ, అజీమ్ ఖాన్, మంథని సత్యం, బూడిద శంకర్, ఎరుకల ప్రవీణ్, కాసిపేట బాపు, భీముని వెంకటస్వామి, పెరవేన లింగయ్య, రాం రాజశేఖర్, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, మంథని రాకేష్,సుమన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేస్తున్న ప్రభుత్వాన్ని నిలదీద్దాం

● ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిద్దాం ● సెప్టెంబర్ తొమ్మిది న జరిగే సభకు భారీగా తరలి రావాలి
● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ





**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ పెంచుతామని చెప్పి మోసం చేసి 20 నెలలు గడిచిన మాట నిలబెట్టుకోవడం లేదని ఎమ్మార్పీఎస్సీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు బుధవారం మంథని ఎస్ఎల్బి గార్డెన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఏర్పడినాక వాగ్దానాలను తొక్కారని ఆయన విమర్శించారు. వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులకు, వితంతువులకు 4000 పెన్షన్ చివరకు ప్రభుత్వంతో పోరాడుతూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. వికలాంగులకు వృద్ధులకు, వితంతువులకు కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన విధంగా పెన్షన్ పెంచి ఇవ్వాలని తాము సెప్టెంబర్ 9న హైదరాబాదులో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మాట ఇచ్చి మోసం చేస్తే ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయడం లేదని ఆయన మండిపడ్డారు. వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ పెరిగేందుకు 30 సంవత్సరాల నుండి ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్నానని దాని ఫలితమే ఇప్పుడు కొనసాగుతున్న 2000 రూపాయల పెన్షన్ అని ఆయన తెలిపారు ఇచ్చిన మాటకు కట్టుబడి రేవంత్ రెడ్డి సర్కార్ వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని లేకుంటే తాడోపేడో తేల్చుకుంటామని ఆయన సవాలు విసిరారు. ఎన్నికల్లో గెలుపు కోసం వికలాంగులను, వృద్ధులను, వితంతువులను మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు పెన్షన్ పెంచి ఇవ్వకుంటే గద్ద దింపే వరకు తాము నిరంతరం పోరాడుతామని ఆయన హెచ్చరించారు సెప్టెంబర్ 9న జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాగా గుణపాఠం చెప్పే విధంగా మనం చాటు చెప్పాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా డివిజన్ మండల స్థాయి నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, అంబాల రాజేందర్ మాదిగ, ఎల్ గోపాల్ పల్లె బాపు మాదిగ, నరిగ మల్లేశ్వరి మంథని చందు, ఐరెడ్డి నారాయణరెడ్డి, కేసారపు నరేష్ మాదిగ, మడిపల్లి దశరథం, అగ్గిమల్ల కొమురయ్య మాదిగ, నేదూరి రవి,పెర్క శ్యామ్, మంథని లక్ష్మణ్, కన్నూరి ఓదెలు, ఆసం తిరుపతి, గద్దల శంకర్,ఊట్ల శ్రీనివాస్,కొయ్యల మొండి, చిలుక సారయ్య,మంథని సమ్మయ్య, ఇందారపు ప్రభాకర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు మల్లేశ్వరి, జిల్లా కన్వీనర్ మామిడి సంపత్, మంథని డివిజన్ అధ్యక్షుడు లక్కేపురి శ్రీనివాస్ లతోపాటు మంత్ర నియోజకవర్గంలోని వివిధ మండలాల కు చెందిన అధ్యక్షులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పందుల దాడిలో గొర్రె మృతి



**ముత్తారం.ఆగష్టు.20.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పందులు దాడి చేసిన ఘటనలో గొర్రె మృతి చెందింది. గ్రామానికి చెందిన అల్లంల రవీందర్ గొర్రె తన కొట్టం వద్ద ఉండగా పందులు దాడి చేసి చంపి తిన్నాయి.గ్రామంలో పందులు బెడద ఉందని గ్రామస్తులు పలుమార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని ఇంటి పరిసరాల్లోకి వదులుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొర్రె ధర సుమారు 15000 ఉంటుందని తమకు న్యాయం జరిగేలా చూడాలని రవి కోరాడు. ఈ ఘటనపై ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రవి తెలిపాడు.

# ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ క్యాంపులు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, పెద్దపల్లి, రామగుండం పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాలలో ఆగస్టు 21 నుంచి 3 రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకుని పోషణ్ ట్రాకర్ ఎఫ్.ఆర్.ఎస్ 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత డయాబెటిక్ శిబిరం..



**జమ్మికుంట ఆగస్టు 20 (ది క్రైమ్ న్యూస్):** ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, జమ్మికుంట వారు నిర్వహించిన ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరాన్ని జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరచుకున్నారు. ఈ యొక్క వైద్య శిబిరం నందు షుగర్ వ్యాధి తో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య పరీక్షలు అందించి డాక్టర్ చే ఉచిత కన్సల్టేషన్ అందించి, మందులు పూర్తి ఉచితంగా అందించడం జరిగినది. రానున్న రోజుల్లో పేద ప్రజల కొరకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిస్తామని హాస్పిటల్ నిర్వాహకులు ఎల్క దేవేందర్ రెడ్డి తెలిపారు.

## కొంపల్లిలోని ఫాక్స్ సాగర్‌కి ఆనుకుని ఉన్న శ్రీ వెంకటేశ్వర ప్లాట్లు మేము దశాబ్దాల క్రితం కొన్నప్పటికీ.... నీటి మునిగిన మా ప్లాట్లు ..



**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు: 20:** కొంపల్లిలోని ఫాక్స్ సాగర్ కి ఆనుకుని ఉన్న శ్రీ వెంకటేశ్వర ప్లాట్లు మేము దశాబ్దాల క్రితం కొన్నప్పటికీ, మా ప్లాట్లు మురికి నీళ్ళల్లో మునిగి చెరువును తలపిస్తున్నాయి అని వాపోతున్నారు. రిటైర్డ్ ఇరిగేషన్ ఏఈ రామారావు మరియు కొంపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మరియు సిబ్బంది కలిసి దూలపల్లి మరియు కొంపల్లి కి సంబంధించిన డ్రైనేజ్ నీళ్లు శ్రీ వెంకటేశ్వర ప్లాట్లలోకి మళ్ళించి మా ప్లాట్లను ముంపుకు గురిచేస్తున్నారని అసోసియేషన్ ఓనర్స్ వాపోతున్నారు మా ప్లాట్లను కష్టపడి ప్రతి రూపాయి పోగు చేసి కొన్నామని తాము అందరం కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి తమ గోడు చెప్పుకున్నామని తమకు తగిన న్యాయం చేస్తామని హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చాడని వారు తెలిపారు, తమ ప్లాట్ల పై కక్షపూరిత చర్య జరుగుతుందని, స్థానిక అధికారులు కుమ్మక్కయి వారి ప్లాట్లను మురికి నీళ్ళల్లో ముంచి వారిని మోసం చేసి ప్లాట్లను స్వాధీనపరుచుకొని మళ్ళీ లేఅవుట్ చేసి లక్షల రూపాయలు దండుకునే కక్ష జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టరేటు అందుకున్న కావటి సతీష్




**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు కావటి మల్లయ్య రాజమ్మ దంపతుల కొడుకు కావటి సతీష్ ఉస్మానియా విశ్వ విద్యాలయం ఠాగూర్ ఆడిటోరియం హైదరాబాద్ లో మంగళ వారం జరిగిన 84 కాన్వి కేషన్ సందర్భంగా ఇస్రో చైర్మన్ డా.వి. నారాయనన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఉస్మానియ విశ్వవిద్యాలయ వి.సి ఆచార్య కుమార్,వివిధ విభాగాల డీన్ లు, ప్రొఫెసర్లు, విద్యారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

## ◆ అధికార యంత్రాంగం, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి/ మహాదేవపూర్/ఆగస్టు - 20:(ది క్రైమ్ న్యూస్):** కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యుసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు. **ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ...** అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టు ల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు ఉన్నారు.



# ఎవరిది ఈ మాయ.. ఏది యూరియా?

◆ అదనంగా వస్తే.. అవస్థలు ఎందుకు? ◆ రాలేదని ఎంపీ కొట్లాట.
◆ ఇచ్చినమని కలెక్టర్ తండ్లాట ◆ ఏది నిజం? ఎవరిది నిజం?
◆ ఎవరు ఎవరిని మభ్యపెడుతున్నారు?◆ చివరకు మునిగేది ఎవరు? ముంచేది ఎవరు?
◆ యూరియా సరఫరా లో విభిన్న ప్రకటనలపై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం మీకోసం...

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** ఒకే రోజు ఇద్దరు ఉన్నత స్థాయి వ్యక్తులు ఒకరేమో ప్రజల ద్వారా ఎన్నుకోబడ్డ నాయకుడు, మరొకరేమో ప్రజల కోసం పనిచేసే అధికారి విభిన్న ప్రకటనలు చేయడం జిల్లారైతాంగాన్ని తీవ్ర గందరగోళానికి గురి చేసింది.

ఢిల్లీలో పార్లమెంటు సాక్షిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ రాష్ట్రానికి రావలసిన యూరియా సగం కూడా కేంద్రం ఇవ్వలేదంటూ.. త్వరగా తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలంటూ ఎందరో ప్రముఖులను కలుస్తూ..రైతాంగం పక్షాన గళం ఎత్తిన వార్త సోషల్ మీడియా పుణ్యమా అని అందరికి సకాలంలోనే చేరింది. ఆ వార్తను చూసిన ప్రతి రైతు కూడా మా తరఫున కొట్లాడడానికి ఒక యువ నాయకుడు ఉన్నాడంటూ సంబరపడ్డారు. ఇక యూరియా అందినట్టే అని ఆశపడ్డారు.ఆ ఆశ నిరాశ కావడానికి, ఆ సంబరం నీరు తాకిన యూరియా వలె కరిగిపోవడానికి ఎంతోసేపు పట్టలేదు. సాయంత్రానికి హడావిడిగా పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రెస్ మీట్ ద్వారా జిల్లాకు అదనంగా 6000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందంటూ చెప్పడం జరిగింది. ఈ వార్త కూడా క్షణాల్లోనే జిల్లా రైతులందరి అరచేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్లకు రానే వచ్చింది. ఒకే రోజు ఇలా విభిన్న ప్రకటనలు రావడంతో రైతు లోకం ఆశ్చర్యానికి గురైంది.

ఈ విషయం మీద ది క్రైమ్ న్యూస్ అక్షరం ముక్క రాని స్మార్ట్ ఫోన్లను వినియోగించే కొందరు రైతులను వివరణ కోరడం జరిగింది. ఆశ్చర్యకరంగా రాజకీయ మేధావులము అని చెప్పుకునే వాళ్లను తలదన్నే రీతిలో కొందరురైతులు విశ్లేషించి చెప్పడం ఆశ్చర్యంతో పాటు ఆనందం కూడా. పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకి స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు ఎవరూ కూడా సహకరించడం లేదన్న సంగతి గత సరస్వతీ పుష్కరాల్లోనే తెలిసిందన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరూ కూడా యూరియా కొరతపై పళ్ళెత్తు మాట మాట్లాడడం లేదు. అదే కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లిపార్లమెంటు సభ్యుడిగా గడ్డం వంశీ రైతుల పక్షాన నిలబడడం... యూరియా కొరతపై కేంద్రాన్ని నిలదీయడం... ఇవ్వాల్సిన కోటాలో సగం కూడా ఇవ్వలేదంటూ రగడ చేయడం స్థానిక నాయకులకు నచ్చక ఇలా కలెక్టర్ ద్వారా గతం కంటే 6000 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామంటూ ప్రకటన ఇప్పించారు అన్న సంగతిని రైతులు చాలా వేగంగానే అర్థం చేసుకోగలిగారు. గతంలో కంటే అదనంగా యూరియాను సరఫరా చేసినట్లయితే గతంలో మాదిరిగా మాకు యూరియా ఎందుకు దొరకడం లేదు? అంటూ ప్రశ్నిస్తున్నారు.

గతంలో ఉన్న సేద్యపు భూమి కంటే ఈసారి కొంత విస్తీర్ణం పెరిగింది కావచ్చు అని అనుకున్నా అదనంగా పంపిణీ చేసిన యూరియా దానికి సరిపోతే... మరి మాకు ఇంతకు ముందులాగా వచ్చే యూరియా ఏమైనట్టు? గతంలో లాగా మేము కాలు మీద కాలేసుకుని వ్యవసాయం ఎందుకు చేయలేకపోతున్నాము? ఒక్క యూరియా బస్తా కోసం రెండు మూడు రోజులు పడిగాపులు గాయాల్సిన పరిస్థితి మాకు ఎందుకు వచ్చింది? అదే భూమి, అదే పంట, అదే రైతులం..ఏదీ మారలేదు. మరి మాకు ఎందుకు యూరియా లేదు? గతం కంటే అదనంగా వస్తే మాకు ఈ తిప్పలు ఎందుకు? ఎవరు బుక్కారు మా యూరియాను? ఎవరిది ఈ మాయ? ఏది యూరియా? అంటూ దీనంగా అడగడమే కాదు... ఇలా ఎవరు ఎవరిని మోసం చేయాలనుకున్నా చివరకు మోసపోయేది మేమే.. నష్టపోయేది కూడా మేమే అంటున్నారు. ఏది ఏమైనా నేడు పెద్దపల్లి పార్లమెంటు పరిధి రైతాంగం కోసమే కాకుండా యావత్ రాష్ట్ర రైతుల యూరియా అవస్థల ను దృష్టిలో పెట్టుకుని ఎంపీ గడ్డంవంశీ చేస్తున్న పోరాటాన్ని మాత్రం రైతుల గమనించడమే కాదు కృతజ్ఞతలు కూడా తెలియజేస్తున్నారు.






ఈరోజు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి సహకార సంఘం గోదాం దగ్గర యూరియా కోసంరైతుల నిరీక్షణ

# 17వ డివిజన్లో రేషన్ కార్డులు, చెక్కుల పంపిణీ



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం, అర్హులైన స్థానిక కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. సాయంత్రం డివిజన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నాయకులు అర్హులైన పలు నిరుపేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రతీ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రజల ఆదరణతో మరిన్ని, సంక్షేమ పథకాలు, సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అనుము రాములు, కాలనీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, నాయకులు జక్కుల దామోదర్, సాగంటి శంకర్, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు

**కాటారం, ఆగస్టు - 20: (ది క్రైమ్ న్యూస్)** బుధవారం కాటారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు,అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ,రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదృష్టి నాయకుడు, ఆయన కాలంలోనే కంప్యూటర్, ఐటీ, టెలికాం విప్లవం ప్రారంభమై, నేటి భారతదేశం ప్రపంచంలో టెక్నాలజీ శక్తిగా ఎదగడానికి బాటలు వేశారు,యువతను రాజకీయాల్లోకి, సమాజ నిర్మాణంలోకి తీసుకువచ్చిన అత్యంత యువ ప్రధానమంత్రి,పంచాయతీ రాజ్ వ్యవస్థను బలపరిచి, గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలపరిచిన నాయకుడు,దేశ ఏకత్వం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించిన మహానేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం ఎందుకు?

- దేవాదాయ శాఖ, ఇంజనీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం






**కాటారం /మహాదేవపూర్/ఆగస్టు -20: (ది క్రైమ్ న్యూస్):** బుధవారం కాళేశ్వరంలో వరద ఉధృతి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాదాయ శాఖ ఏ ఈ అశోక్ కు నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని సరస్వతి పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు.పూర్తి చేయాలంటే ఇపుడు వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గోదావరి ఘాటు వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం ఎందుకు?

- దేవాదాయ శాఖ, ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/మహాదేవపూర్/ఆగస్టు -20: (ది క్రైమ్ న్యూస్):** కాళేశ్వరం గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించిన దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాళేశ్వరంలో వరద ఉధృతి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాదాయ శాఖ ఏ ఈ అశోక్ కు నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని సరస్వతి పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేక పోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు.పూర్తి చేయాలంటే ఇపుడు వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అలసత్వం ప్రదర్శించేఅధికారులపైకఠినచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.

# మృతురాలి కుటుంబానికి పొదుపు సంఘ నగదు అందజేత



**తిమ్మాపూర్, ఆగస్టు 20,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులోని శ్రీ భవాని మహిళా పొదుపు సంఘ సభ్యురాలు కత్తి శారద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సంఘంలో సభ్యురాలి పొదుపు మొత్తం10,300 రూపాయలను భర్త కత్తి శ్రీనివాస్ కు పోరండ్ల,అలుగునూరు మహిళా సమితి సంఘం అధ్యక్షురాల్లు తోడేంగ రజిత, చౌదరి దేవేంద్ర సంఘ సభ్యుల సమక్షంలో అందజేశారు.సంఘ ఉపాధ్యక్షురాలు సిరిసిల్ల స్వప్న, పాలకవర్గం సింగం సాగరిక ,బుర్ర రాణి ,పల్లె కవిత, పుట్ట పద్మ, పంబాల స్వప్న ,గుడిపాటి సరోజ, వేల్పుల మౌనిక, అగునూరి స్వప్న ,చల్ల స్రవంతి, అకౌంటెంట్ సిరిసిల్ల రేణుక నగదు అందజేతలో పాల్గొన్నారు.

# ముత్తారంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ముత్తారం.ఆగష్టు.20.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## ● ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అడ్లూరి





**ధర్మపురి, ఆగష్టు 20, (ది క్రైమ్ న్యూస్):** భారత మాజీ ప్రధాని, విజనరీ లీడర్ స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన మహానివాళి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే భారతదేశం ఐటీ విప్లవం దిశగా పయనించిందని అడ్లూరి పేర్కొన్నారు. నేటి యువతకు టెక్నాలజీ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధమైందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన కాలంలో అమలు చేసిన 18 ఏళ్లకు ఓటు హక్కు, పంచాయతీ రాజ్ సంస్కరణలు, ఆధునిక టెలికమ్యూనికేషన్ విస్తరణ భారత ప్రజాస్వామ్యానికి మైలురాళ్లు అయ్యాయని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ కలలలోని భారతదేశం యువత ఆధారంగా, విజ్ఞానం ఆధారంగా ఎదిగే శక్తివంతమైన దేశం అని అన్నారు. ఆ కలను నెరవేర్చే దిశగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. అంతేకాకుండా, రాజీవ్ గాంధీ వారసత్వాన్ని కొనసాగిస్తూ, తెలంగాణ అభివృద్ధి ప్రజాస్వామ్యం బలపర్చడం వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం కోసం తాను ఎప్పటికీ కట్టుబడి ఉంటానని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సోదరుడు మృతి... అధికారులు, కాంగ్రెస్ శ్రేణుల నివాళి





**మానకొండూర్, ఆగస్టు 20,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రెండవ సోదరుడు కవ్వంపల్లి రాజేశం(67) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత నెల రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న రాజేశం హైదరాబాద్ లో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని స్వగృహానికి తరలించగా బుధవారం మృతి చెందడంతో కవ్వంపల్లి ఇంట విశాదం నెలకొంది. రాజేశంకు భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా మృతి విషయం తెలుసుకున్న జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు, వివిధ పార్టీల ప్రముఖులు, అధికారులు రాజేశం భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కవ్వంపల్లికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వర్,పోలీస్ శాఖ అధికారులు, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తిమ్మాపూర్ మాజీ వైస్ ఎంపిపి తుమ్మెనపల్లి శ్రీనివాసరావు, పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,మానకొండూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, బండారు రమేష్ గౌడ్, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, గంకెడి లక్ష్మారెడ్డి,బుదారపు శ్రీనివాస్, బి.రాఘవరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, అలవాల కోటి, మాతంగి అనిల్, కొమ్మెర దేవేందర్ రెడ్డి,మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు రాజేశం అంతిమ యాత్రలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# కమాన్ పూర్ మండల సగర సంగం అధ్యక్షునిగా శంకర్



**రామగిరి,ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండల సగార (ఉప్పరి) సంఘం అధ్యక్షునిగా రేవల్లి శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం సగారా కార్యాలయం వద్ద సమావేశాన్ని గౌరవాధ్యక్షుడు సుతారి రాజేందర్, మాజీ అధ్యక్షుడు పోతుల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా సుతారి రాజేందర్ ఉపాధ్యక్షులుగా ఇందులో పోతుల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కుందారపు సారయ్య, కోశాధికారిగా చీరాల సదయ్య, కార్యదర్శులు కుందారపు సంపత్ కంజుల రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా డొంకెన అఖిల్ రేవల్లి శివ గజ్జల శ్రీకాంత్ సుతారి మల్లేష్ డొంకెల విజయ్ సలహాదారులుగా ఆసం శంకరయ్య తాడిశెట్టి ఓదెలు లను ఏకగ్రీవంగా నియమించుకున్నారు. ఈ కార్యక్రమం లో కంజుల శ్రీనివాస్ , సుతారి రవి , సుతారి సదకర్ , సుతారి రమేష్ సగర కులం సంఘంఆధ్వర్యం లో రెవెల్లి రాజయ్య , దొనికేనా మల్లేష్, రెవెల్లి రమేశ్, గాండ్ల రవి, గుంపుల స్వామి,, ఆసం శంకర్ మరియు మిగత కుల సభ్యుల సమక్షంలో నిర్వ హి చడం జరిగింది.

# రామ మందిర నిర్మాణానికి శ్రీకారం



**రామగిరి,ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండల కేంద్రంలో భవ్యమైన రామ మందిర నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. శిథిలమైన ఆంజనేయస్వామి దేవాలయం ను తొలగించి ఆస్థానంలో రామ మందిర నిర్మాణానికి శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు పూనుకున్నారు. హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి వద్ద పూజలు నిర్వహించి స్వామివారిని తాత్కాలికంగా పెట్టడం జరిగింది. దాతల సహాయ సహకారాలతో మళ్లీ నూతన శ్రీరామ మందిర నిర్మాణం జరగనుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ ఆచార్యుల చేతుల మీదుగా ఉదయం జరిగింది. ఉదయం 6 గంటలకు పెద్ద ఎత్తున పూజా పునస్కారాలు చేసి స్వామివారిని ఆయన స్థలం నుండి పక్కకు పెట్టడం జరిగింది. శిథిలమైన గుడి స్థానంలో నూతన గుడి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, భక్తులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగేపల్లి అజయ్, దేవనూరి చంద్రమౌళి, చెన్నోజు బ్రహ్మాచారి, సంఘం శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్, గుంపుల స్వామి, కిషోర్, సంతోష్, శ్యామ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# రేపాకలో చిడపీడల నివారణపై రైతులకు అవగాహన



**ఇల్లంతకుంట, ఆగస్టు 20,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాకలో గొల్లపెల్లి, సోమరంపేట, అరేపల్లి గ్రామాల రైతులకు యూపిఎల్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పత్తి, పొలంలో వచ్చే వివిధ రకాల చీడపీడల నివారణకు యుపిఎల్ కంపెనీ వారి"ఉలాల.మెకరీనా"పత్తిలో " కెవుక" పొలంలో ఉపయోగాలను వివరిస్తూ కంపెనీ మందులపై అవగాహన కల్పించి స్వీప్ పవర్ యొక్క ఐదు లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ గురించి వివరించారు.కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రంజిత్ రెడ్డి. విష్ణు రావు. గుంటిమహేష్ .సాగర్ డీలర్లు ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగితే అనేక వ్యాధులు పరార్.. అద్భుతమైన హెూమ్ రెమిడీస్



ప్రస్తుతం చాలా మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. కొన్ని హెూమ్ రెమీడిస్ పాటించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తాగినట్లయితే శరీరంలోని కొన్ని సమస్యలు తొలగిపోతాయి. అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అన్ని వేళలా మందులు తీసుకునే బదులు, మీరు వంటగదిలోని కొన్ని వస్తువులపై ఆధారపడవచ్చు. అటువంటి పదార్థాలలో ఒకటి అల్లం. అల్లం అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. ఇందులో క్రోమియం, విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ కూడా ఉన్నాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడగలదు. మీరు టాన్సిల్ సమస్యలతో బాధపడుతుంటే మీకు అల్లం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. గొంతు నొప్పి నుండి టాన్సిలైటిస్ వరకు అన్నింటి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయి. అలాగే ఇవన్నీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అల్లం రసం కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అల్లం రసం తాగడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం రసం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మేలు చేస్తుంది.ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అల్లం రసం కలపండి. క్రమం తప్పకుండా తాగాలి. అప్పుడు తేడా మీకే అర్థమవుతుంది. మీరు రోజంతా చాలా ఉల్లాసంగా ఉండగలరు. అయితే మీరు నిద్రలేచి, ఖాళీ కడుపుతో ఈ అల్లం నీటిని తాగితే, మీరు కేవలం కొన్నింటితో బరువు తగ్గవచ్చు. అందుకే ఈరోజు నుండే అలవాటు చేసుకోండి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. వీటిని అనుసరించే ముందు వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# డయాబెటిస్ ఎన్ని రకాలు..

## ఎలా సంభవిస్తుంది? నివారణ చర్యలు ఏమిటి?

డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారుతోంది. నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భారతదేశంలో ఈ సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు యువత చిన్న వయస్సులోనే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాబెటిస్ అనేది చాలా తీవ్రమైన సమస్య. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల కారణంగా సంభవిస్తుంది. దానిని నియంత్రించకపోతే అది క్రమంగా శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రెట్టింపు అవుతుంది. మధుమేహం రావడానికి గల కారణాలను, దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం. మధుమేహం అంటే ఏమిటి? శరీరంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగినప్పుడు ఈ సమస్యను డయాబెటిస్ అంటారు. వాస్తవానికి, శరీరంలోని రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించే పని ఇన్సులిన్ ద్వారా జరుగుతుంది. ఇది ప్యాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి అయిన తర్వాత రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల క్లోమం తగినంత పరిమాణంలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరిగి మధుమేహం సమస్య ప్రారంభమవుతుంది. మధుమేహం రకాలు మధుమేహం ప్రధానంగా రెండు రకాలుగా విభజించబడింది: టైప్-1, టైప్-2 మధుమేహం. ప్యాంక్రియాస్‌లో ఏదైనా లోపం కారణంగా చిన్నతనం నుండి ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, పిల్లవాడు టైప్-1 డయాబెటిస్‌కు గురవుతాడు. అతని శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవటం వలన అతని జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వబడుతుంది. టైప్-2 మధుమేహం మన అనారోగ్య జీవనశైలి కారణంగా వయస్సు పెరిగేకొద్దీ వస్తుంది. కానీ ఈ రోజుల్లో యువత అనారోగ్య జీవనశైలి చిన్న వయస్సులోనే టైప్-2 డయాబెటిస్‌కు కారణం అవుతోంది. టైప్ 2 డయాబెటిస్‌కు కారణాలు అనారోగ్య జీవనశైలి ఒత్తిడి బయట జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం క్రమరహిత జీవనశైలి తక్కువ శారీరక శ్రమ ఊబకాయం మధుమేహం నివారణ జీవనశైలి మెరుగుదల ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవడం తగినంత నీరు తాగడం ఒత్తిడిని తగ్గించండి శారీరకంగా చురుకుగా ఉండటం రోజూ అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడం స్థూలకాయాన్ని నియంత్రిస్తుంది కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించడం బయట జంక్, ఫాస్ట్ ఫుడ్ తక్కువగా తినండి

# ధర్మపురిలో కోర్టు శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలి

## - బార్ అసోసియేషన్ న్యాయవాదులు



**ధర్మపురి, ఆగష్టు 20, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురిలో కోర్టుకు శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఫోలియో జడ్జి ని హైకోర్టులో కలిసి న్యాయవాదులు విన్నవించారు. ధర్మపురిలో 2021 సంవత్సరములో కోర్టు ఏర్పాటుకాగా ప్రస్తుతం ఉన్న తాత్కాలిక భవనాన్ని శాశ్వత భవనంగా కేటాయించాలని ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు సీనియర్ బార్ కౌన్సిల్ మెంబర్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో హైకోర్టు లో పోర్టు ఫోలియో జడ్జి యారా రేణుక ని కలిసి కోరడం జరిగింది. వారు దానికి సానుకూలంగా స్పందించారని ఈసందర్భంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీ గూడ జితేందర్ రెడ్డి, సీనియర్ ఈసీ మెంబర్ రౌతు రాజేశ్, ఈసీ మెంబర్ కస్తూరి శరత్ కుమార్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు



**రామగిరి,ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):** మంథని నియోజకవర్గ ప్రదాత అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు అని యూత్ కాంగ్రెస్ కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు రాజు రెబల్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. నేడు తెలంగాణలో అభివృద్ధి ప్రదాత అంటే శ్రీధర్ బాబు మాత్రమే అని రాజు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఐటి కంపెనీలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఎంతో మేలు చేస్తున్నారని దీంతో నిరుద్యోగ సమస్య రూపుమాపడంలో శ్రీధర్ బాబు దిట్ట అని అన్నారు. విదేశాల నుండి ఐటీల కొరకు కోట్ల నిధులు తీసుకువచ్చి తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సర్కార్ అప్పులకు చేస్తే నేడు ప్రజా సర్కార్ ఆ అప్పులకు పను పూడుస్తూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారికి పేద ప్రజలకు అండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి పనులు మాత్రం ప్రతిపక్షాలకు కనిపించడం లేదని కళ్ళు లేని కబోధులని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

# శ్రీ ఆదివరాహస్వామి కమిటీకి దరఖాస్తులు

## - ఎండోమెంట్ చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారీ
## - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ ఒక ప్రకటన విడుదల



**రామగిరి,ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహ స్వామి యొక్క పునరుద్ధరణ కమిటీ కొరకు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్య ర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండోమెంట్ చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారీ ఆగస్టు 19 వ తేదీ తర్వాత ఆసక్తి గల వ్యక్తులు కమిటీ సభ్యత్వం కోసం తమ దరఖాస్తులను నిబంధనల లోని ఫారం రెండు ద్వారా నిర్దేశించిన ప్రొఫార్మాలో ఈ నోటీసు తేదీ నుండి 20 రోజుల లోపు హైదరాబాదులోని దేవాదాయ డైరెక్టర్, సబ్జెక్ట్ ఆలయం యొక్క జాయింట్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్లకు పంపించాలని పేర్కొన్నారు. కాగా గత పాలకవర్గం గడువు పూర్తయి సుమారు 20 నెలలు గడిచిన అనంతరం నోటిఫికేషన్ వచ్చింది. దీనికొరకు గాను ఆశాభహులు ఎదురుచూస్తున్నారు. చైర్మన్ పదవి ఎవరికి వరించునో వేచి చూడాల్సిందే.

# సాంకేతిక రంగానికి పునాది వేసిన మహనీయుడు దివంగత ప్రధాని రాజీవ్

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సయీద్ అన్వర్



**రామగిరి,ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):** భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన మహనీయుడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయీద్ అన్వర్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 81 జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అను వారు మాట్లాడుతూ యువకులకు శక్తినిచ్చిన మహనీయుడని రాజీవ్ గాంధీ ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతాడని అన్నారు. రాజీవ్ గాంధీ టెలి కమ్యూనికేషన్ రక్షణ వాణిజ్య విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టిన మహనీయుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, సింగల్ విండో చైర్మన్ఇనగంటి భాస్కర్ రావు ఇంగంటి రామారావు ,మల్యాల తిరుపతి ఏఎంసీ డైరెక్టర్స్ అబ్దుల్ రఫీక్,,కాంగ్రెస్ నాయకులు రంగు సత్య నారాయణ, ,కిషన్ రెడ్డి,మల్యాల మహేష్,నాగునూరి నర్సయ్య,బోనాల సత్యం,చాట్ల గట్టయ్య,చాట్ల రాజమల్లు,గఫర్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజి




## బాధగా తింటున్నారా బరువు పెరుగుతారు!

బరువు తగ్గేందుకు ఆహారపు మోతాదు తగ్గించడం, పదార్థాల్లో మార్పులు చేసుకోవడం మాత్రమే కాదు. ఆహారం పట్ల మన దృక్పథాన్ని కూడా స్పష్టంగా, సానుకూలంగా ఉంచుకోవాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. మనసు నిండా అపరాధ భావన పెట్టుకుని ఆరోగ్యకరమైనది తిన్నా సరే, అది శరీరానికి అనారోగ్యాన్నే చేకూరుస్తుందని అంటున్నారు. అందుకే బరువు తగ్గే క్రమంలో ఆహారంతో మన అనుబంధం ఎలా ఉండాలన్నదానికి సంబంధించి కొన్ని సూచనలు చేస్తున్నారు. మనసారా తినండి మైండ్‌ఫుల్‌నెస్ అనేది ఏ పనిలోనైనా ముఖ్యమే. అంటే చేస్తున్న పని మీద పూర్తి ఏకాగ్రత. అలాగే ఆహారం విషయంలోనూ. మనం ఏం తింటున్నాం, దాని రంగు, ఆకృతి, పోషకాలు, రుచి వీటన్నింటినీ అనుభవిస్తూ తినడం వల్ల పొట్టకు తిన్న అనుభూతితో పాటు శరీరానికి ఆరోగ్యం చేకూరుతుంది. బరువు తగ్గాలంటే ఇది ఈ సమయంలో ఇంతే తినాలిఅన్నట్టుగా కాకుండా, ఒక రోజు మొత్తంలోనో ఒక వారం మొత్తంలోనో మనం పూర్తి చేయవలసిన ఆహార లక్ష్యాలను పెట్టుకుని, వాటిని మనసుకు నచ్చిన వేళల్లో నచ్చిన విధంగా తినే ఏర్పాటు చేసుకుంటే పని సులభం అవుతుంది. చోడ్‌దో అప్పుడప్పుడు మనం టెంప్ట్ అయిపోయి తినవద్దు అనుకున్న ఆహారాన్ని కూడా తినేస్తుంటాం. అలాంటప్పుడు 'ఇంక ప్లాన్ మొత్తం నాశనం అయిపోయినట్టే' అని ఫీల్ అవ్వకుండా, ఇవాళ నాకు నచ్చిన ఆహారాన్ని ఎంజాయ్ చేశాను, రేపటి నుంచి మళ్లీ నా ప్రణాళికను అనుసరిస్తాను అనుకోవచ్చు. లేకపోతే అపరాధ భావనతో కీరాదోసకాయలాంటి ఆరోగ్యకరమైన దాన్ని తిన్నా, అది కూడా మన బరువు పెరిగేలా పనిచేస్తుంది. పూర్తిగా నములుతూ, నెమ్మదిగా, ఆకలిని గమనిస్తూ ఆహారం తీసుకోవడం అన్నది హాయిగా బరువు తగ్గేందుకు ఒక మంచి చిట్కా. ఇలా గమనించడం వల్ల నిజమైన ఆకలి లేదా ఊరికే ఆకలిలాగా కలిగే సంకేతాల మధ్య తేడా పసిగట్టవచ్చు. ఎవరైనా నచ్చిన ఆహారాన్ని తినేందుకు అర్హులే. కానీ కొన్ని లక్ష్యాలు సాధించడం కోసం మార్పులు చేసుకున్నా, మనం వాటిని పూర్తి స్థాయిలో పాటించలేకపోవచ్చు. అలాంటప్పుడు మనకు చేతకాదు, నియంత్రణ లేదు.. ఇలా అనుకోకుండా, ఎదుటి వారి పట్ల చూపినట్టే మన పట్ల మనం కూడా సహానుభూతి చూపించుకోవచ్చు. అలా చేయడం వల్ల మరింత బలంగా తయారవుతాం.

## చాపకింద నీరులా..

ఆరోగ్య సంరక్షణలో చాలాదేశాలు ముందున్నప్పటికీ హెపటైటిస్ బి, సి.. ప్రజారోగ్యానికి సవాల్ విసురుతూనే ఉన్నాయి. ఏటా పది లక్షలకు పైగా ప్రాణాలను బలిగొంటున్నాయి. సాధారణ ప్రజలతో పోలిస్తే.. శ్రామిక మహిళలపై అధిక ప్రభావం చూపుతున్నాయి. ఈ 'సైలెంట్ ఇన్‌ఫెక్షన్లు'.. చాపకింద నీరులా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. హెపటైటిస్ బి, సి లక్షణాలతో అనారోగ్యానికి గురైనప్పుడు.. చాలామంది మామూలు అలసట, హార్మోన్ల హెచ్చుతగ్గులు, ఒత్తిడిగా భావిస్తుంటారు. దాంతో వ్యాధి ముదిరి ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగాలు చేస్తున్న మహిళల్లో సమయ పరిమితులు, బాధ్యతలు సర్వసాధారణం. ఈ క్రమంలో ఆరోగ్య సంరక్షణపై అంతగా దృష్టిపెట్టడం లేదు. కొన్ని సంస్థలు వెల్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులకే ఎక్కువగా స్క్రీనింగ్ చేస్తున్నాయి. హెపటైటిస్ నిర్ధారణ పరీక్షలు అరుదుగానే జరుగుతున్నాయి. అంతేకాకుండా.. డయాగ్నోస్టిక్ కేంద్రాలు, క్లినిక్స్ వంటివి సాధారణ వ్యాపార సమయాల్లోనే నడుస్తాయి. దాంతో, ఉద్యోగ-ఉపాధి రంగాల్లో పనిచేసేవారికి స్క్రీనింగ్ చేయించుకోవడం వీలు కావట్లేదు. ఫలితంగా, రోగనిర్ధారణ పరీక్షలు తగ్గి.. వారి ప్రాణాల మీదికి వస్తున్నది. ఈ సమస్యలకు ఆన్-సైట్ స్క్రీనింగ్ సౌకర్యాలు లేకపోవడం కూడా సమస్యను మరింత జటిలంగా మారుస్తున్నది.

# గట్ హెల్త్‌కు బెస్ట్ ఫుడ్స్ - ఎన్నో సమస్యలకు పరిష్కారం..!!



ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి పోషకాలు అవసరం. మనం తీసుకునే ఆహారం జీర్ణమై శరీరానికి శక్తిని ఇవ్వటంలో జీర్ణ వ్యవస్థ ప్రధాన భూమిక పోషిస్తోంది. కడుపు ఆరోగ్యం బాగుంటేనే శరీరం పూర్తి ఫిట్ గా.. అన్ని రకాల శక్తి అందుతుంది. ఏ మాత్రం జీర్ణవ్యవస్థ సక్రమంగా లేకపోయినా.. శరీరం లో ఎన్నో సమస్యలు మొదలవుతాయి. జీర్ణవ్యవస్థ బాగుండాలంటే గట్ ఆహారం చాలా అవసరం. దీని ద్వారా పూర్తిగా జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. జీర్ణ క్రియను మెరుగు పర్చేందుకు కొన్ని ఫుడ్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణవ్యవస్థను గట్ అని కూడా పిలుస్తారు. ఇది కడుపు, ప్రేగులు మరియు పెద్దప్రేగులను కలిగి ఉంటుంది. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయకపోవటానికి అనేక కారణాలు ఉంటాయి. అందులో అధిక యాంటీ బయోటిక్స్ వినియోగం.. ఒత్తిడి.. నిద్ర లేకపోవటం.. శారీరక వ్యాయామ లేమి.. ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవటం వంటివి కారణాలుగా చెబుతున్నారు. ఆరోగ్యకరమైన గట్ నిర్వహణ కోసం పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, బీన్స్, గింజలు, తృణధాన్యాలు వంటివి అవసరం. ఎక్కువగా ఫైబర్ ఆహారం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పప్పులు, గింజలు, ధాన్యాలు లేదా గింజలు వంటి ఎంపిక చేసిన కూరగాయల వేరియంట్‌లలో లభించే ప్రీబయోటిక్ ఫైబర్‌ల నుండి గట్ ఆరోగ్యం చాలా వరకు ప్రయోజనం పొందవచ్చు. పండ్లు మరియు కూరగాయల ద్వారా శరీరానికి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు మరియు ఆరోగ్యాన్ని ఇచ్చే పదార్థాలు లభిస్తాయి. %సూశ్రీంశీ =ఝుఃు% తిరుమల కొండకు ఉచిత ప్రయాణం, పరిమితం - ఇక ఫ్రీ బస్సులో ఇవి తప్పనిసరి..!! జీర్ణవ్యవస్థలో ప్రేగులకు నీరు తప్పనిసరి. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంతో పాటు పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది మరియు మలాన్ని మృదువుగా చేస్తుంది. మూలికలు, సుగంధ ద్రవ్యాలు, రంగు రంగుల పండ్లు మరియు కూరగాయలు, గింజలు మరియు గింజలు, గ్రీన్ - బ్లాక్ టీ, కాఫీ, కోకో మరియు డార్క్ చాక్లెట్ వంటి పాలీఫెనాల్స్ అధికంగా ఉండే ఆహారాలు గట్ మైక్రోబయోమ్ కు మేలు చేస్తాయి. పెరుగు, కిమ్చి, సౌర్‌క్రాట్, కేఫీర్, కొంబుచా మరియు టేంపే వంటి పులియబెట్టిన ఆహారాలు జీర్ణ ఆరోగ్యంకు ప్రయోజనకరం. ధ్యానం, నడక, తగినంత నిద్ర, ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. వీటి ద్వారా జీర్ణ వ్యవస్థను బలోపేతం చేసుకుంటే.. శరీరం బలంగా.. ఆరోగ్యంగా ఉంటుంది. ఇతరత్రా సమస్యల పరిష్కారానికి మేలు చేస్తుంది.

# చిన్న పిల్లలకూ నిద్ర ఉండట్లేదు..

## మంచిగా పడుకోవాలంటే పేరెంట్స్ ఈ టిప్స్ పాటించాలి!

ఒత్తిడి.. పెద్దల్నే కాదు, పిల్లల్నీ చిత్తు చేస్తున్నది. విద్యాపరమైన టార్గెట్లలో బాల్యం బందీ అవుతున్నది. ఇక డిజిటల్ గ్యాడ్జెట్ల వాడకం.. పిల్లల నిద్రా నాణ్యతను దెబ్బతీస్తున్నది. వాటిల్లోంచి వచ్చే బ్లూలైట్ వల్ల.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ సహజ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నది. మొత్తంగా.. నేటితరం చిన్నారులకు కంటినిండా నిద్ర కరువైపోతున్నది. జీవనశైలిలో మార్పుల వల్ల ఈ సమస్య నుంచి బయట పడే అవకాశం ఉన్నది. కొంతమంది పిల్లలు.. ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. కొందరికి అస్సలు నిద్రపట్టదు. అలాంటి వారిని నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, చిన్నారుల ఎదుగుదలలో ఆహారం తర్వాత నిద్రే కీలకమైంది. మెదడు వికాసానికీ నిద్ర దోహదం చేస్తుంది. కాబట్టి, పిల్లలకు కంటినిండా నిద్ర ఎంతో అవసరం. ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక దినచర్యను అలవాటు చేయాలని చెబుతున్నారు నిపుణులు. కథల పుస్తకాలు చదవడం, చిన్నచిన్న వ్యాయామాలు, మృదువైన సంగీతం వినడం వంటివి పిల్లల మనసును ప్రశాంతపరుస్తాయి. ఇక స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం, పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం.. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. వారాంతాల్లోనూ ఒకే సమయానికి నిద్రలేచే అలవాటు.. నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక పిల్లల్లో నిద్రను ప్రోత్సహించడానికి.. బెడ్‌రూమ్ చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోవాలి. మంచం సౌకర్యవంతంగా ఉండాలి. మనసుకు ప్రశాంతత చేకూర్చే పుస్తకాలు కూడా మంచి నిద్రకు ఆహ్వానం పలుకుతాయి. రాత్రి పడుకునే ముందు శరీరాన్ని సున్నితంగా స్ట్రెచ్ చేయడం, యోగా లాంటివీ.. నిద్రకు సహకరిస్తాయి. అయితే, ఇలాంటి దినచర్యలను పాటించడం కేవలం స్వల్పకాలిక పరిష్కారం కోసమే కాదు. ఇది పిల్లల్లో భావోద్వేగ పరంగా, మానసికంగా సానుకూల




మార్పు తీసుకొస్తుంది. స్థిరమైన, ప్రశాంతమైన దినచర్య.. పిల్లలకు స్వీయ నియంత్రణపై నైపుణ్యాన్ని నేర్పుతుంది. దీర్ఘకాలంలో పిల్లలు ఒత్తిడిని నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. మెరుగైన భావోద్వేగాలను కలిగి ఉంటారు. మంచినిద్ర వేసే ఈ పునాది.. పిల్లల తరువాతి జీవితంలో మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పలు సర్వేలూ చెబుతున్నాయి.

# మార్కెట్

## మొబైల్స్‌పై జీఎస్టీ 5 శాతమే వేయాలి..

### కేంద్ర ప్రభుత్వానికి ఐసీఈఏ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: మొబైల్ ఫోన్లు, వాటి విడిభాగాలపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను 5 శాతానికి తగ్గించాలని భారతీయ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 18 శాతం పడుతుండగా.. ఇది చాలా భారంగా ఉందని పేర్కొన్నది. జీఎస్టీ స్లాబుల సంఖ్యను 4 నుంచి 2కు తగ్గించేందుకు మోదీ సర్కారు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఐసీఈఏ పై విధంగా కోరుతున్నది. కాగా, ప్రస్తుతం రోజువారీ వినియోగ ఉత్పత్తులపై 5 శాతం, స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్-సర్వీసెస్‌పై 18 శాతం, లగ్జరీ-హానికర ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీ పడుతున్నది. అయితే వీటిలో 12, 28 శాతం రేట్లను తొలగించి.. 5, 18 శాతం రేట్లకే జీఎస్టీ విధానాన్ని పరిమితం చేయాలని భావిస్తున్నారు. 12 శాతం స్లాబులోని 99 శాతం గూడ్స్‌ను 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం గూడ్స్‌ను 18 శాతంలోకి మార్చనున్నట్టు తెలుస్తున్నది. అయితే 5, 18 శాతం స్లాబుల్లో ఇప్పుడున్న వస్తూత్పత్తులపై పన్ను భారం ఇకపైనా అలాగే ఉంటుందని సమాచారం. దీంతో మొబైల్ ఫోన్లపై పన్నును తగ్గించాలని, దాన్ని 5 శాతం స్లాబులోకి మార్చాలని ఐసీఈఏ కోరుతున్నది. నేటి డిజిటల్ యుగంలో విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, పాలనాపరమైన అంశాల్లో మొబైల్ ఫోన్ నిత్యవసర వస్తువుగా మారిందని, పన్ను భారాన్ని తగ్గించాలని ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మహీం ద్రు అంటున్నారు. కాగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెల జీఎస్టీ కౌన్సిల్ భేటీలో ఇది తేలనున్నది.




# రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు.. భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం

### టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాలకు కష్టాలు

### ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్‌ఎంఈలకూ ఇబ్బందులే

### ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు

న్యూఢిల్లీ : అమెరికాలోకి వచ్చే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు.. లక్షల్లో ఉద్యోగాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే దేశీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారిప్పుడు. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పైనే ప్రధానంగా ఆధారపడిన భారత వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 3 లక్షలదాకా ఉద్యోగాలు రిస్క్‌లో పడవచ్చని అంచనా వేస్తుండటం గమనార్హం. దేశంలో పెద్ద ఎత్తున ఉండే డిమాండ్, అమెరికాయేతర దేశాలకు భారీగా జరుగుతున్న ఎగుమతుల వల్ల సుంకాల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని కొందరు చెప్తున్నా.. మెజారిటీ విశ్లేషకులు మాత్రం కీలక రంగాలు కుదేలేనన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాహన విడిభాగాల తయారీ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)లు ఒడిదొడుకులకు గురి కావచ్చంటున్నారు. ఔషధ రంగం వంటి ఒకట్రెండు ఇండస్ట్రీలపై టారిఫ్‌ల






ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చంటూనే.. చివరకు ఐటీ సేవలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) కూడా ప్రభావితం కావచ్చని చెప్తుండటం ఆందోళనల్ని రేకెత్తిస్తున్నది. కొత్త కొలువుల్లేవ్.. పాత పనులుండవ్ భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల ఎగుమతుల్లో మెజారిటీ వాటా అమెరికాదే. అందుకే ఆ దేశం టారిఫ్‌లు ఇప్పుడు ఈ రంగాల్లో ప్రకంపనల్ని పుట్టిస్తున్నాయి. పెరిగే సుంకాల భారం.. అమెరికాలో భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల వస్తూత్పత్తుల ధరల్ని పెంచగలవు. ఇదే జరిగితే మార్కెట్‌లో అమ్మకాలు పడిపోతాయి. ప్రత్యామ్నాయంగా అమెరికన్లు ఇతర దేశాల నుంచి వస్తున్న వస్త్ర, రత్నాలు-ఆభరణాల వైపు చూసే వీలున్నది. దీంతో క్షీణించే ఎగుమతులు.. ఉత్పత్తి తగ్గుదలకు దారితీస్తే అంతిమంగా వ్యయ నియంత్రణ, ఉద్యోగుల తొలగింపులు, నష్టాల్లో ఉన్న సంస్థల మూసివేతలే ఉంటాయని ఆయా రంగాల నిపుణులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సుంకాలు ఇలాగే కొనసాగితే దేశీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 2 నుంచి 3 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డట్టేనని అంచనా వేస్తున్నారు. ఇక ఉన్న ఉద్యోగాలనే తీసేసే కంపెనీలు.. కొత్తగా నియామకాలకు ఎందుకు వెళ్తాయని కూడా ప్రశ్నిస్తున్నారు. దీంతో ఉద్యోగావకాశాలూ సన్నగిల్లుతాయని పలువురు పేర్కొంటున్నారు. తాత్కాలిక, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో లాజిస్టిక్ వర్కర్లు, షాప్-ఫ్లోర్ వర్కర్లు, సేల్స్ సిబ్బందికి ఇబ్బందులేనన్న అంచనాలున్నాయి. టెక్స్‌టైల్స్, ఆటో కంపోనెంట్స్, వ్యవసాయ, రత్నాలు-ఆభరణాల రంగాలు అమెరికా సుంకాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే వీలున్నది. టారిఫ్‌లు 6 నెలలు ఇలాగే ఉంటే అత్యధికంగా జీవనోపాధినిస్తున్న వస్త్ర పరిశ్రమల్లో లక్ష ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నది. సూరత్, ముంబై సీప్జ్ వంటి రత్నాల హబ్‌ల్లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులు రిస్క్‌ను ఎదుర్కొంటారు.

# విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ముసుగు తొలగలేదు

**పోరాటాలతో ప్లాంట్‌నుకాపాడుకోవాల్సిందే**

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు**




విశాఖపట్టణం,ఆగస్ట్20 : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రజానీకం యావత్తు ముందుకు రావాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్.నరసింగరావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ యు.రామస్వామి విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్రైవేటీ-రణను ఆపలేదని గత ప్రభుత్వాన్ని ప్రజలు ఘోరంగా ఓడించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్రైవేటీ-కరణ కానివ్వమని గట్టిగా హామీ ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నేడు పూర్తిగా కేంద్ర బిజెపి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ-కరణను సమర్ధిస్తున్నదని మండిపడ్డారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 34 విభాగాలుగా చేసి ఆపరేషన్, మెయిం-టె-నెన్స్ మొత్తం పనులను కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆగష్టు 16న ఆశక్తి గలవారు సెప్టెంబరు 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని బిడ్‌లు ప్రకటించారని తెలిపారు. దీని వలన పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లతో సహా మొత్తం పనులన్నీ కొత్త కాంట్రాక్టర్లకు అప్పగిస్తారని తెలిపారు. స్థానికులుగా ఉన్నవాందరూ పూర్తిగా పనులు కోల్పోతారని, గాజువాక ప్రాంతం ఎడారిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ సాయంతో కేంద్ర ప్రభుత్వం 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్షంగా తొలగించారు. రెండు దఫాలు వి.ఆర్.ఎస్ పేరుతో అత్యంత నైపుణ్యం కలిగిన ఆఫీసర్లు, కార్మికులను బయటకు గెంటివేస్తున్నారని ఆగ్రహించారు. గత ప్రభుత్వ కాలంలో కొత్తవారిని తీసుకోవాలని పోరాడామని, గత ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపలేక పోయిందని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం వున్న కార్మికులనే వేలాది మందిని తొలగించి ప్రైవేట్‌వారికి అప్పగించడానికి పూనుకుంటు-న్నదని పేర్కొన్నారు. కార్మికులపై పూర్తిగా నిర్బంధం ప్రయోగించడానికి యాజమాన్యానికి అవకాశం కల్పించిందని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని వెల్లడించారు. విశాఖ స్టీల్‌లో తల తిప్పకుండా ఉండేవిధంగా ఎమర్జన్సీని సాగిస్తున్నదని, నిరాహారదీక్షా శిబిరాన్ని కూల్చివేసారని, నిరాహారదీక్షలకు అనుమతించడం లేదని మండిపడ్డారు. కార్మికులను భయపెట్టి ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. ఇప్పటివరకు బిజెపి చేసిన తప్పుడు వాదనలను టిడిపి నాయకులు భుజానవేసుకొని అదే వాదనలు చేస్తున్నారని తెలిపారు.వాస్తవాలు కప్పిపుచ్చి బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇప్పుడున్న 300 మంది స్థానిక కాంట్రాక్టర్లను తొలగించి బయట వారిని రప్పించి ఆర్సీలార్ మిట్టల్‌కు అప్పగించడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. పల్లా శ్రీనివాస్ పదే పదే విశాఖ స్టీల్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్లపై తీవ్రంగా విరుచుకుపడ్డారని, 2వేల మంది పనిచేయని ట్రేడ్ యూనియన్ నాయకులున్నారని ఆరోపించారని మండిపడ్డారు. పనిచేయని కార్మికులు ఎవరున్నారో చూపించాలని సవాల్ చేశారు.కొంతమంది టియు నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాలు అమ్ముకున్నారని పదే పదే ప్రకటిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, ఎసిబి అన్ని సంస్థలతో వెంటనే విచారణ జరిపించాలని సవాలు విసిరారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్లు, కార్మికులు శ్రమతోనే స్టీల్ ఉత్పత్తి అవుతున్నదని, ప్రతి సంవత్సరం 50లక్షల టన్నులు ప్రాణాలను ఫణంగా పెట్టి కార్మికులు ఉత్పత్తి చేస్తున్నారని వెల్లడించారు. ఉత్పత్తి చేసే వారిపై హేళన చేయడం, కఠినంగా ఉంటామని హెచ్చరికలు చేయడానికి వీరికి ఏమి అధికారం ఉందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పటికీ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు, ఆఫీసర్లు కలిసి పోరాటాలు చేస్తున్నామని, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి ఆధ్వర్యంలో ఈ పోరాటం సాగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ను ప్రవేట్ చేయాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు సమకూర్చడం లేదని వెల్లడించారు. విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ 30సంవత్సరాల నుండి ఉత్పత్తి చేస్తున్నా సొంతగనులు ఇవ్వకుండా ఆర్సీలార్ మిట్టల్‌కు సొంతగనులు ఇవ్వాలని టిడిపి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహించారు. టాటా, జిందాల్ స్టీల్‌ఎ÷-లాంట్‌లు కూడా చేసిన ఒప్పందాలు విఫలమయ్యాయని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆర్సీలార్ మిట్టల్‌ను రంగంలోకి దించుతున్నారని ఆగ్రహించారు.

# పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలకు పురస్కారాలు

**ఉద్యోగులకు పురస్కారాలు అందచేసిన సంచాలకులు**



విజయవాడ,ఆగష్టు20 : స్వాతంత్ర్య దినోత్సవం - 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖలో వివిధ విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులకు మరియు సిబ్బందికి బుధవారం పశుసంవర్ధక శాఖ సంచాలకులు, డా.టి. దామోదర నాయుడు అవార్డ్స్ అందచేశారు. ఈ కార్యక్రమములో సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు, అదనపు సంచాలకులు, ఆరోగ్య విభాగం, అదనపు సంచాలకులు, ప్రణాళిక విభాగం, సంచాలకులవారి కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది, పురస్కార గ్రహీతలు, పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సంఘ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పశుపోషకులందరుకు స్వాతంత్ర్య ఫలాలు అందాలని, వారు ఆర్థిక అభివృద్ధి సాదించి, మన శాఖ ద్వారా మన రాష్ట్రము మరింత ఆర్థిక అభివృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశుపోషకుల ఉన్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మారుమూల ప్రాంతాలలో ఉన్న పశు పోషకులకుసైతం అందే విధంగా చూడాలని కోరారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆశయాలు, ఆకాంక్షలు మరియు స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలకు అనుగుణంగా కార్యోన్ముఖులు కావాలని సిబ్బందికి దిశ నిర్దేశర గావించారు. ముఖ్యంగా పశూత్పత్తులైన పాలు, గ్రుడ్లు మరియు మాంస ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉండేలా చూడాలని ఆకాక్షించారు. విశిష్ట సేవలను అందించిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రోత్సాహకంగా ఈ పురస్కారాలను అందించడం జరిగినదని తెలియజేసారు. కార్యక్రమంలో గౌరవ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధప్రదేశ్ వారు వివిధ హోదాలలో ఉన్న 67 పశుసంవర్ధక శాఖ సిబ్బందిని జ్ఞాపిక మరియు దుశ్శాలువాతో సత్కరించారు. ఇందులో సంయుక్త సంచాలకులు - 1, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు - 3, ఉప సంచాలకులు - 5, సహాయ సంచాలకులు - 7, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు - 8, గణాంక సిబ్బంది -1 కార్యాలయ సిబ్బంది-8, పారా సిబ్బంది - 12 పశుసంవర్ధక సహాయకులు - 4, వ్యాధి నిర్ధారణా ల్యాబ్ సిబ్బంది - 4, గోపాలమిత్రాలు - 3 మరియు ఇతరములు - 11 మంది పురస్కారాలు అందుకున్నారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు

**పిఠాపురం మహిళలకు పవన్ కానుక**

అమరావతి,ఆగష్టు20 : శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మి వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభ మవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటు-ంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు- చేసుకోవాలని మహిళలకు సూచించారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

# గిన్నిస్రికార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర

అమరావతి,ఆగస్ట్20 : ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

# స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

పక్క రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం

ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం

ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్



అమరావతి,ఆగష్టు20 : కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు-చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లోపథకం అమలు తీరును అధ్యయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వ లేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీ-మ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు-చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రిక్రల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రిక్రల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. ఘాట్ రోడ్ ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖకు అదనంగా నిధులు మంజూరు

అమరావతి,ఆగష్టు20 : విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా కేంద్రం నుంచి రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు అదనంగా నిధులు మంజూరయ్యాయి. ఈ విద్యా సంవత్సరం సమగ్ర శిక్షణకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను రాష్ట్రానికి కేంద్రం మంజూరుచేసింది. మంత్రి లోకేశ్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఐసీటీ- ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు-కు కేంద్రం ఈసారి రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతోపాటు- డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా.. ఈ ఏడాది రూ.45 కోట్లకు గానూ 96 శాతం మేర రూ.43.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివాసీ విద్యార్థులకు వసతిగృహాల కోసం రూ.11 కోట్లు- మంజూరుచేసింది.

# పటిష్టంగా నూతన క్రిమనల్ చట్టాల అమలు

**ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు**

**సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్**

అమరావతి,ఆగష్టు20 : నూతన క్రమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్(ఒఈ),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ఈసఈ),మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్ళకు ,ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం వంతం చేయాలని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు,జైళ్ళు, ఫోరన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాల,బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే - ట్రైనింగ్ అండ్ కెపాసిటీ- బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్,మానిటరింగ్ ఆఫ్ ఆర్గనైజ్డ్ -క్రై-మ్,వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీ కరణ,తగిన సిబ్బంది ఏర్పాటు-,సిటిజన్ సెంట్రిక్ ప్రోవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇ-మెయిల్ సేవలను సిసిటిఎన్స్తో ఇంటిగ్రేషన్,ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఎపి పోలీసులు చేపట్టిన ఎపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,శక్తి యాప్ వంటి వినూతన్న చర్యలను గోవింద్ మోహన్ ప్రశంసించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ కలక్టరేట్లు- సహా డివిజన్,మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పారు.డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో,వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- చెప్పారు.అదే విధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో నమోదుకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- తెలిపారు. ఈవీడియో సమావేశంలో జైళ్ళశాఖ డిజి అంజనీ కుమార్,శాంతి భద్రతల అదనపు డిజి ఎన్.మధుసూదన్ రెడ్డి,జైళ్ళశాఖ డిఐజి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# ఎఐ ద్వారా రెండు గంటల్లోనే దర్శనం

**శ్రీవారి దర్శన వేళలు మారుస్తున్నాం**

**విఐపి దర్శనాలను 8నుంచి 8-30కి ముగిస్తాం**

**మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు**

తిరుపతి,ఆగష్టు20 : ఏఐ ద్వారా భక్తులకు రెండు గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు-తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు -టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు.




# విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి

టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు– కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్–టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు– గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.




# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు

భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు – 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు– టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు–, ఇంటర్వ్యూలు ప్లాన్ చేస్తున్నట్లు– సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది. ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ప్లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.

# హీరో సూర్యతో వెంకీ అట్లూరి మూవీ

కొలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం తన 46వ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చుట్టూ ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అయింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ నటించనున్నారన్న వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. ఈ రూమర్స్‌పై తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి స్పందిస్తూ.. అనిల్‌కపూర్‌ను మేము ఎప్పుడూ కలవలేదు. ఆయనతో ఫోన్‌లో కూడా మాట్లాడలేదు. కానీ, ఎక్కడి నుంచి ఈ వార్తలు పుట్టుకొచ్చాయో మాకు తెలియదు. ఇలాంటి రూమర్స్‌ను నమ్మకండి. అధికారికంగా మేము చెప్పిన సమాచారాన్నే నమ్మండని స్పష్టం చేశారు. 'సార్' , 'లక్కీ భాస్కర్' సినిమాల తర్వాత వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో మమితాబైజు హీరోయిన్‌గా, అలాగే రవీనా టాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఈ 'సూర్య 46' చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది. మేకర్స్ ఈ సినిమాను వచ్చే 2026 వేసవిలో విడుదల చేయాలని భావిస్తున్నారు. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీ–వల రిలీజ్ చేసిన సూర్య బర్త్ డే పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ప్యూర్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ గా గా వస్తున్న ఈ సినిమాకు ' విశ్వనాథం అండ్ సన్స్' అనే –టైటిల్ ను ఫిక్స్ చేశారట. కథకు తగ్గట్టు– ఈ టైటిల్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే ఆ –టైటిల్ ను ఫిక్స్ చేసారని సమాచారం. త్వరలోనే ఈ సినిమా –టైటిల్ ను అఫీషియల్ గా ప్రకటించబోతున్నారట.







# సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

## పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ– వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. –ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ– వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.


# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ– వెర్షన్‌లో తొలగించినట్లు– సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు– తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. –క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు– తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

# యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై స్పందించిన ధనశ్రీవర్మ..!






టీమిండియా క్రికెటర్ యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై ఆయన మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ తొలిసారిగా స్పందించారు. విడాకుల సమయంలో కోర్టులో ఎదుర్కొన్న మానసిక వేదనను, ఆ తర్వాత జరిగిన టీ-షర్ట్ వివాదాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. కోర్టులో తీర్పు వెలువరించే సమయంలో ఆమె తన భావోద్వేగాలను కంట్రోల్ చేయలేక, అందరితో కలిసి కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ మాట్లాడింది. 'విడాకుల రోజున మేమిద్దరం కూడా మానసికంగా సిద్ధమయ్యే ప్రయత్నం చేసాం. కానీ, తీర్పు ఇవ్వబోతున్నప్పుడు, నా భావోద్వేగాలను అదుపు చేయలేకపోయాను. ఆ క్షణంలో నేను ఎంత బాధపడుతానో చెప్పలేక ఒక రకంగా ఏడ్చేశాను. ఆ తర్వాత చాహల్ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు' అని చెప్పింది. విడాకుల సమయంలో చాహల్ ధరించిన 'బీ యువర్ ఓన్ షుగర్ డాడీ' అని రాసి ఉన్న టీ-షర్ట్ పెద్ద వివాదాన్ని రేపింది. దీనిపై ధనశ్రీ స్పందిస్తూ 'ఈ విషయంలో ప్రజలు నన్నే నిందిస్తారని మేం ముందే ఊహించాం. టీ-షర్ట్ గురించి తెలిసేలోపే.. నాపై నిందలు మోపుతారనే అభిప్రాయం ఏర్పడింది' అని తెలిపింది. కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత చాహల్ టీ-షర్ట్‌కి సంబంధించిన వీడియోలను చూసి ఆమె ఆశ్చర్యపోయానని చెబుతూ.. 'అరే, వాట్సాప్‌లో చెప్పొచ్చు కదా! అలా ఎందుకు వేసుకున్నాడో?' అని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి సున్నితమైన విషయాలను ఎంతో పరిపక్వతతో చూసుకోవాలని భావించానని అన్నారు. 'ప్రజలను ఆకట్టుకోవడం కోసం అనాలోచిత వ్యాఖ్యలు చేయడం నాకు ఇష్టం లేదు. మా కుటుంబ విలువలను, అతని కుటుంబ గౌరవాన్ని కాపాడాలనే భావనతోనే అలా స్పందించాను' అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పరిస్థితిని వివరిస్తూ 'మహిళగా, బంధాన్ని నిలబెట్టుకోవాలని, అన్నింటినీ మినహాయించుకొని జీవనం సాగించాలని మనం నేర్చుకుంటాం. మన తల్లులు ఎంతో గౌరవంగా ఆ మాటలు చెప్పినట్లయితే, అది నిజమే' అని తెలిపారు. పెళ్లి బంధంలో ఉన్నప్పుడు, తన భర్త చాహల్‌కు తాను అండగా నిలిచానని, చిన్న చిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు అతనితో అంగీకారంగా ఉంటూ ఎప్పుడూ కృషి చేశానని ధనశ్రీ గుర్తు చేసుకున్నారు. చాహల్, ధనశ్రీ వర్మ 2020లో వివాహం చేసుకున్న తర్వాత ఐదేళ్ల వివాహ బంధం ముగియడంతో ఈ విడాకులు తీసుకున్న విషయం ఇటీవల వార్తల్లో నిలిచింది.

# రోకో లేకుండానే భారత జట్టు.. 1

7 ఏళ్లలో ఇదే తొలిసారి..! 2008 నుంచి ఇప్పటి వరకు టీమ్ ఇదే.. ఆసియా కప్ టోర్నీ వచ్చే నెలలో మొదలుకానున్నది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు టీ20 ఫార్మాట్‌లో జరుగనుండగా.. అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా భారత్-పాకిస్తాన్ మధ్య జరిగే హైవోల్టేజ్ మ్యాచ్ కోసం నిరీక్షిస్తున్నారు. టోర్నమెంట్ షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగనుంది. అయితే, భారత జట్టు ఈ మ్యాచ్ ఆడుతుందో.. లేదో ఇంకా స్పష్టత రాలేదు. అదే సమయంలో, సెప్టెంబర్ 10న యుఏఈతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. 2008 తర్వాత భారత జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేరు లేకపోవడం ఇదే మొదటిసారి. 17 సంవత్సరాల తర్వాత వారిద్దరు లేకుండానే జట్టు ఈ టోర్నమెంట్ ఆడనుంది. 2008 నుంచి ఇప్పటి వరకు భారత జట్టు ఎంతగా మారిపోయిందో ఓ లుక్కేద్దాం రండి..!

## 2008లో కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. రోహిత్‌కు ఇదే తొలి ఆసియా కప్..

2008లో ఆడిన ఆసియా కప్‌లో మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్‌గా ఉన్నాడు. ఇది రోహిత్ శర్మకు తొలి ఆసియా కప్. ఆ ఎడిషన్‌లో విరాట్ జట్టులో లేడు. యువరాజ్ సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆ ఎడిషన్‌లో, టీమ్ ఇండియా ఫైనల్‌కు చేరుకుంది. అయితే, శ్రీలంక చేతిలో 100 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. 2010లో వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్‌కు కూడా ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఆ ఎడిషన్‌లో జట్టులో ఉన్నారు. అయితే, జట్టుకు ఎవరినీ వైస్ కెప్టెన్‌గా నియమించలేదు. 2010లో ఫైనల్‌లో శ్రీలంకను 81 పరుగుల తేడాతో ఓడించి భారత జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. 2012లో వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్‌లో ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీకి వైస్ కెప్టెన్సీ బాధ్యత అప్పగించారు. రోహిత్ శర్మ కూడా జట్టులో ఉన్నాడు. 2012లో సెమీ-ఫైనల్స్‌లో ఓడిపోవడంతో భారత జట్టు ఎలిమినేట్ అయ్యింది. ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను రెండు పరుగుల తేడాతో ఓడించి పాక్ టైటిల్ గెలిచింది.

# ఆసియా కప్‌కు జైస్వాల్‌ను ఎంపిక చేయకపోవడం అన్యాయం

## మాజీ స్పిన్నర్ ఆర్ అశ్విన్



ఆసియా కప్ 2025 కోసం భారత టీ20 జట్టును ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టులోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం.




# ఆసియా కప్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు దక్కని చోటు..

## అసంతృప్తిని వ్యక్తం చేసిన అభిషేక్ నాయర్



వచ్చే నెలలో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియా కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చోటు కల్పించకపోవడంపై అందరినీ ఆశ్చర్యపరిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సత్తా చాటిన, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ వరకు నడిపించిన అయ్యర్‌కు 15 మంది సభ్యుల జట్టులోనే కాకుండా, ఐదుగురు స్టాండ్‌బై ఆటగాళ్ల జాబితాలో కూడా చోటు దక్కలేదు. దాంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే బీసీసీఐ నిర్ణయంపై టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ లాంటి స్టార్ ఆటగాడు కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా ఎలా లేడో నాకు అర్థం కావడం లేదు. అతడిని 20 మందితో కూడిన జట్టులో ఎందుకు తీసుకోలేదో తెలియడం లేదు. ఈ నిర్ణయం అతనికి జట్టులో ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనే స్పష్టమైన సంకేతం ఇస్తుంది' అని పేర్కొన్నాడు. సెలక్షన్ అనేది కేవలం ఆటగాడి ప్రతిభను మాత్రమే కాకుండా, కొంతమంది వ్యక్తుల ఇష్టాలకు ఆధారపడి ఉండవచ్చని నాయర్ వ్యాఖ్యానించాడు. అయితే, జట్టులో చోటు కల్పించకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పందించారు. 'శ్రేయస్ తప్పేమీ లేదు. తాము కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుతానికి అతను తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే' అని కామెంట్ చేశాడు. అలాగే, అభిషేక్ శర్మ బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న ఆటగాడు కావడంతో యశస్వి జైస్వాల్ వంటి ఆటగాడిని పక్కన పెట్టడం అనివార్యమైందని అగార్కర్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 17 మ్యాచ్‌లలో 175.07 స్ట్రయిక్ రేట్‌తో 604 పరుగులు చేసి, అత్యధిక స్కోరర్ చేసిన ఆరో ప్లేయర్‌గా నిలిచాడు. ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆటగాడిని కీలకమైన టోర్నమెంట్‌కు ఎంపిక చేయకపోవడంపై క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# స్పోర్ట్స్



# చిక్కుల్లో పాకిస్తాన్ మాజీ కెప్టెన్..

## వసీం అక్రమ్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు..

పాకిస్తాన్ మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ చిక్కుల్లో పడ్డాడు. గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌కు ప్రచారం చేస్తున్న మాజీ బౌలర్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశారు. జూదం, బెట్టింగ్ యాప్స్‌ను ప్రోత్సహిస్తున్న అక్రమ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముహమ్మద్ ఫైజ్ లాహోర్‌లోని నేషన్ సైబర్ క్రైమ్ ఏజెన్సీ(%చీజజ×ూ%)కి ఫిర్యాదు చేశాడు. విదేశీ బెట్టింగ్ యాప్ 'బాజీ'తో అక్రమ్‌కు సంబంధం ఉందని ఫైజ్ ఆరోపించారు. పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ ఈ బెట్టింగ్ యాప్ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నాడన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ అయిన పోస్టర్, వీడియో క్లిప్‌లో వసీం అక్రమ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌కు మద్దతు తెలుస్తోందని.. ఇది యాప్‌పై సాధారణ ప్రజల్లో ఆసక్తిని పెంచిందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ క్రైమ్స్ యాక్ట్ 2016 కింద అక్రమ్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫైజ్ సైబర్ క్రైమ్ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశాడు. ఇదిలా ఉండగా.. భారత్‌లో బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన పలువురు సెలబ్రిటీలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నిస్తున్నది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అనేక కేసులను ఏజెన్సీ దర్యాప్తు చేస్తోంది. చాలామంది పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడం, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆ యాప్‌కు సంబంధించిన ప్రకటనల్లో పాల్గొన్న వ్యక్తులు, ముఖ్యంగా సినీతారలు, క్రికెటర్లపై ఈడీ చర్యలు చేపడుతున్నది. ఈ కేసులో ఈడీ చాలా మంది నటీనటులు, ప్లేయర్స్‌ను ప్రశ్నించింది. ఈ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్ ప్రజల నుంచి డబ్బును దోచుకుంటున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లు తమను తాము నాలెడ్జ్ ఆధారిత గేమింగ్‌గా చూపించుకుంటాయని, కానీ నకిలీ అల్గారిథమ్‌ల ద్వారా అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తాయని దర్యాప్తులో వెల్లడైంది.

# మను భాకర్‌కు కాంస్యం.. ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్

షిమ్కెంట్(కజకిస్థాన్): ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ల అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. పోటీల రెండో రోజైన మంగళవారం జరిగిన మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో డబుల్ ఒలింపియన్ మను భాకర్ కాంస్య పతకంతో మెరిసింది. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన ఫైనల్లో మను భాకర్ 219.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో క్వియాన్కె మా(చైనా, 243.2), జిన్ యాంగ్(కొరియా, 241.6) వరుసగా స్వర్ణ, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. మహిళల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లోనూ మను భాకర్(583), పాలక్(573), సురుచిసింగ్(574)తో కూడిన భారత త్రయం కాంస్యం ఖాతాలో వేసుకుంది. మరోవైపు మహిళల జూనియర్ పిస్టల్ ఈవెంట్‌లో యువ షూటర్ రశ్మిక సెహగల్ 241.9 పాయింట్లతో స్వర్ణంతో మెరిసింది. అదే దూకుడు కొనసాగిస్తూ టీమ్‌ఈవెంట్‌లోనూ రశ్మిక(582), వంశిక చౌదరీ (573), మోహిని సింగ్(565)త్రయం పసిడి కైవసం చేసుకుంది. టోర్నీలో ఇప్పటి వరకు భారత్ ఐదు స్వర్ణాలు సహా రెండు రజతాలు, నాలుగు కాంస్య పతకాలతో కొనసాగుతున్నది.

